**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 270 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## కృత్రిమ మేధకు మానవ్ శక్తి

- విలువల వన్నెలద్దుదాం
- డేటా సార్వభౌమత్వాన్ని కాపాడదాం
- టెక్నాలజీపై మానవ నియంత్రణ అవసరం
- కృత్రిమ మేధకు ప్రజలు ముడి సరకు కాకూడదు
- ఏఐ సమిట్ దేశాధినేతల ప్లీనరీలో ప్రధాని మోదీ పిలుపు

మిగతా 2లో



దిల్లీ: కృత్రిమ మేధలో (ఏఐ) అనైతిక వ్యవహారశైలికి అంతం లేదని, డేటా సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, రక్షణ చర్యలు పారదర్శకంగా ఉండటానికి దానికి నైతిక బలమిద్దామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆకాంక్షిత భారత్‌లో అంతర్జాతీయ ఏఐ ప్రయాణం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 'భారత్ బుద్ధుడి నేల. సరిగా అర్థం చేసుకోవడం ద్వారానే సరైన చర్యలు చేపట్టవచ్చని ఆయన చెప్పేవారు. అందుకే అందరూ కలిసి ఏఐ సరైన ముద్ర వేసేలా రోడ్డు మ్యాప్‌ను

## టెక్నాలజీ, మానవత్వం మిళితం కావాలి



ఏఐ సమ్మిళిత అభివృద్ధి కోసం టెక్నాలజీ, మానవత్వం మిళితం కావాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ప్రస్తుతం భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అన్ని డిజిటల్ టూల్స్‌కు మార్గదర్శకత్వం కోసం సమగ్ర విధానం కావాలని పిలుపునిచ్చారు. భారత్, ఫ్రాన్స్ కలిసి ఏఐ ఫ్రేమ్‌వర్క్ కోసం ఉమ్మడిగా పని చేస్తాయని చెప్పారు.

మిగతా 2లో

# మోసానికి షర్ట్, ప్యాంట్ వేస్తే అది చంద్రబాబు

- అబద్ధానికి రెక్కలు తొడిగితే చంద్రబాబు మాటలు
- శ్రీ వైయస్ జగన్ ఫైర్
- ప్రతి బడ్జెట్‌లోనూ ప్రజలకు వంచన, మోసం
- ఈ ఏడాది బడ్జెట్‌లోనూ తప్పుడు గణాంకాలు
- మొత్తం కాకి లెక్కలు. పూర్తిగా అవాస్తవాలు
- తేల్చి చెప్పిన శ్రీ వైయస్ జగన్
- రాష్ట్ర వార్షిక బడ్జెట్, తిరుపతి లడ్డూ. ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్ లింక్ అంశాలపై మాట్లాడిన శ్రీ వైయస్ జగన్.



తాడేపల్లి: 'మోసానికి షర్ట్, ప్యాంట్ వేస్తే అది చంద్రబాబు.. అబద్ధానికి రెక్కలు తొడిగితే అవి చంద్రబాబు మాటలు'.. అని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. చంద్రబాబు పాలనలో ప్రతి బడ్జెట్‌లోనూ ప్రజలకు వంచన, మోసమే అని, ఈ ఏడాది బడ్జెట్‌లోనూ అన్నీ తప్పుడు గణాంకాలు, మొత్తం కాకి లెక్కలు. పూర్తిగా అవాస్తవాలే అని శ్రీ వైయస్ జగన్ ఫైర్ అయ్యారు. చంద్రబాబుది ఆర్థిక అస్తవ్యస్త నిర్వహణ అన్న ఆయన, రాష్ట్ర అప్పులపై పదే పదే అవే అబద్ధాలు చెబుతున్నారని, ఆదాయంలో దారుణ స్థితిలో మన రాష్ట్రం ఉందని, 'కాగ్' రిపోర్ట్ ప్రకారం దేశంలో 22వ స్థానం నిల్చిందని శ్రీ వైయస్ జగన్ వెల్లడించారు.

ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఇంటింటికీ బాండ్లు పంపి పచ్చి మోసం చేశారని, వాటిలో ఏదీ అమలు చేయకుండా వంచన, దగా చేశారని, చివరకు ఉద్యోగులకు కూడా భారీ మోసం చేశారని, రెండేళ్లుగా ఉద్యోగుల జీతాలు పెరగలేదని, వారికి ఐఆర్ ఇవ్వలేదని, పీఆర్సీ ప్రస్తావనే లేదని గుర్తు చేశారు.

'చంద్రబాబు హ్యాబిట్యువల్ అఫెండర్' అన్న శ్రీ వైయస్ జగన్, ఆయనకు మోసాలు కొత్త కానే కాదని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తేల్చి చెప్పారు.

రాష్ట్ర వార్షిక బడ్జెట్, తిరుపతి లడ్డూ. ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్ లింక్ అంశాలపై మీడియాతో మాట్లాడిన శ్రీ వైయస్ జగన్, ఇంకా ఏమన్నారంటే..:

**ప్రతి బడ్జెట్‌లోనూ వంచన. మోసం:**

సాధారణంగా ఏ ప్రభుత్వానికైనా కూడా ఐదు బడ్జెట్‌లు ఉంటాయి. ఆ అవకాశాన్ని ప్రజలు ఏ ప్రభుత్వానికైనా ఇస్తారు. ఈ చంద్రబాబునాయుడుగారి ప్రజా వ్యతిరేక వెన్నుపోటు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో బడ్జెట్ ప్రవేశపెట్టారు. దీంతో ఇంకా రెండు బడ్జెట్లు మాత్రమే మిగిలాయి. ఈ మూడు బడ్జెట్ల ద్వారా చంద్రబాబుగారు రాష్ట్రానికి, ప్రజలకు ఏం మంచి చేశారని, చేస్తారని పరిశీలిస్తే ఎక్కడా మంచి కనపడదు. మోసమే కనిపిస్తుంది. ప్రజలను వరుసగా వెన్నుపోటు పొడుస్తూ, వారిని వంచిస్తున్నారు.

**మోసానికి ప్యాంట్, షర్ట్ తొడిగితే చంద్రబాబు:**

ఈ బడ్జెట్‌లోనూ చంద్రబాబు తాను ఇస్తానన్న సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు, మ్యానిఫెస్టో హామీలు పూర్తిగా గాలికెగిరిపోయాయి. అన్ని వర్గాలనూ మోసం చేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ విషయంలో ప్రజలను మోసం చేయడానికి అన్ని రకాలుగా ముందుగానే

మిగతా 2లో



## ఫుట్‌బాల్ ఆడుతూ ఎంపీ రికీ సింగ్కాన్ మృతి

షిల్లాంగ్: మేఘాలయ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. షిల్లాంగ్ ఎంపీ, వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ (వూపా) నాయకుడు రికీ ఆండ్రూ జె సింగ్కాన్ మరణించారు. గురువారం (ఫిబ్రవరి 19) సాయంత్రం షిల్లాంగ్‌లో ఫుట్‌బాల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి

మిగతా 2లో



## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్



### కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

### ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు.

## ఎన్నాళ్లీ ఉచిత పంపకాలు?

### రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సూటి ప్రశ్న



'ఉదయం నుంచి అవసరమైనవన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే ప్రజలు ఎందుకు పనిచేయాలి? అన్నీ ఉచితంగా వస్తుంటే వాళ్లు పనిచేయడం ఎక్కడి నుంచి నేర్చుకుంటారు? ఎన్నాళ్లీ ఉచిత పథకాల అమలు? ఇదేనా మనం చేసే జాతి నిర్మాణం? రాష్ట్ర ప్రభుత్వాలన్నీ దాదాపుగా రెవెన్యూలోటులోనే ఉన్నా ఈ పథకాల అమలుకు డబ్బు ఎక్కడి నుంచి తెస్తున్నాయి? నెలవారీ ఆదాయంతో ఉద్యోగుల

మిగతా 2లో




## జగన్ ఒరిజినల్ నేరస్థుడు

- తన నేరాల్ని కప్పిపుచ్చుకునేందుకే ఇతరులపై బురద
- కల్తీ నెయ్యి పాపం నుంచి దృష్టి మరల్చేందుకే హెరిటేజ్‌పై దుష్ప్రచారం
- సొంత ఖర్చులతో క్రికెట్ చూడ్డానికి వెళితే మీకేం నొప్పి?
- హోం మంత్రి అనిత ధ్వజం

మిగతా 2లో

## త్వరలో డీఎస్సీ

### మంత్రి నారా లోకేశ్ వెల్లడి



జాబ్ క్యాలెండర్ కింద త్వరలోనే డీఎస్సీ ప్రకటించనున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వెనకబడిన ప్రాంతమైన కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో విద్యా, ఉపాధి అవకాశాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. 'సమగ్ర శిక్షా అభియాన్'పై గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 'సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఉద్యోగులకు.. ఏపీ, తెలంగాణ, కేరళ, తమిళనాడుతో పోలిస్తే ఏపీలోనే జీతాలు ఎక్కువగా

మిగతా 2లో

## జగన్ రెడ్డి గారూ... బడ్జెట్ గురించి, విమానాల గురించి మీరు మాట్లాడడమా?



- అబద్ధాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని అచ్చెన్నాయుడు విమర్శ
- ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా
- అంకెల గారడీతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది జగన్ కాదా అని ప్రశ్న
- లడ్డూ ప్రసాదం అపచారం నుంచి దృష్టి మళ్లించేందుకే కొత్త డ్రామాలు
- అసెంబ్లీకి రాకుండా మీడియా ముందు ఏడవడం మానుకోవాలని హితవు

2లో

# మోసానికి షర్ట్, ప్యాంట్ వేస్తే అది చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించుకున్నారు కాబట్టి, అబద్ధాలను కూడా రక్తి కట్టించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను నెరవేర్చకపోయినా పదే పదే అబద్ధాలు చెబుతూ.. సూపర్ హిట్ అంటూ నిస్సిగ్గుగా గోబెల్స్ ప్రచారానికి దిగారు. 'మోసానికి షర్టూ, ప్యాంటూ వేస్తే చంద్రబాబు అవుతాడు'. అలాగే అబద్ధానికి రెక్కలు కడితే అవి చంద్రబాబు మాటలు అవుతాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా అవే పచ్చి అబద్ధాలు. తప్పుడు లెక్కలు. లేని గొప్పలు. చంద్రబాబు భజన కనిపిస్తున్నాయి.

**పబ్లిసిటీ పీక్. పర్ఫార్మెన్స్ వీక్:**

రాష్ట్ర ప్రగతి గురించి. ఆర్థిక వ్యవస్థ గురించి చంద్రబాబు మాటలు కోటలు దాటుతాయి. వాస్తవ లెక్కలు చూస్తే అవి గడప కూడా దాటని పరిస్థితులు కనపడతాయి. చంద్రబాబు హయాంలో అంతా కూడా పబ్లిసిటీ పీక్. ఫెర్ఫార్మెన్స్ వీక్. ఇదే చంద్రబాబు పాలనలో స్టాండర్డ్‌గా కనిపించే సత్యం.

2024--25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి అంటే జీఎస్‌డీపీ 11.75 శాతంగా చంద్రబాబు చెబుతూ వచ్చారు. అదే సమయంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతం మాత్రమేనని ఆయన తన ఆఫీసులో కూర్చుని అంకెలు రాసేస్తారు. అదే విధంగా 2025--26కు సంబంధించి రాష్ట్ర జీఎస్‌డీపీ గ్రోత్ రేట్ 10.75 శాతంగా గొప్పలు చెప్పుకుంటారు. అదే సమయంలో దేశ జీడీపీ గ్రోత్ రేట్ 8 శాతమే. మరి రాష్ట్రంలో గ్రోత్ రేట్ 10.75 శాతంగా నమోదైందని చంద్రబాబుగారు తన డబ్బాను తానే కొట్టుకుంటున్నారు. ఫ్యాబ్రికేటెడ్ నంబర్లతో తన డప్పు తానే కొట్టుకోవడం మనందరికీ కనిపిస్తుంది.

**ఒకవేళ ఆ గణాంకాలే వాస్తవమైతే..?:**

నేను ఒకటే అడుగుతున్నా. జీడీపీ, రాష్ట్ర వృద్ధి రేటు ఆ స్థాయిలో ఉంటే, నిజంగా రాష్ట్రం పురోగతిలో ఉందని అర్థం. ప్రైమరీ, సెకండరీ, టెరిషరీ సెక్టార్లు పురోగతి సాధిస్తున్నాయని దాని అర్థం. వ్యవసాయ, పారిశ్రామిక, తయారీ, సేవల రంగాలన్నీ చాలా వేగంగా పరిగెడుతున్నాయని దాని అర్థం. మరి చంద్రబాబు చెప్పిన ఈ లెక్కలే నిజమైతే, జీఎస్‌డీపీలో గ్రోత్ రేట్ ఈ రకంగా ఉంటే, రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం కూడా నిజంగా ఇదే రీతిలో పెరిగి ఉండాలి కదా? ప్రజల ఆదాయాలు పెరిగి ఉంటే వారి కొనుగోలు శక్తి కూడా పెరగాలి కదా?. తద్వారా ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయం కూడా పెరిగి ఉండాలి కదా?. ఇదంతా సైక్లికల్ కదా?. కానీ అది జరిగిందా?.

**వాస్తవ ఆదాయాలు. గణాంకాలు పరిశీలిస్తే..:**

2024--25లో చంద్రబాబుగారి మొదటి సంవత్సరం. రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయం రూ.1,19,927 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో చెప్పారు. కానీ ఆ ఏడాది రాష్ట్రానికి నికరంగా వచ్చిన ఆదాయం కేవలం రూ.95,407 కోట్లు. అదే అంతకు ముందు ఏడాది, 2023--24లో అంటే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ చివరి ఏడాదిలో రాష్ట్ర సొంత ఆదాయం (ఎస్ఓఆర్) రూ.93,354 కోట్లు. అంటే పెరుగుదల కేవలం 2.2 శాతం మాత్రమే. అలా, ఆ బడ్జెట్‌లో చంద్రబాబు లెక్కలు వేసిన రూ.1,19,927 కోట్లు గాలికెగిరిపోయాయి. ఇక 2025--26లో కూడా బడ్జెట్ గారడీ చేస్తూ రాష్ట్ర సొంత ఆదాయాన్ని రూ.1,27,703 కోట్లుగా ప్రొజెక్టు చేశారు. కానీ ఈ జనవరి, ఫిబ్రవరి వరకు లెక్కేసుకుంటే, కాగ్ నివేదికల ప్రకారం ఈ పది నెలల్లో రాష్ట్రానికి వచ్చిన నికర ఆదాయం రూ.75,964 కోట్లు మాత్రమే. అదే గత ఏడాది.. 2024--25లో 10 నెలల్లో వచ్చిన ఆదాయం రూ.72,864 కోట్లు. అంటే పెరుగుదల కేవలం 4.25 శాతం. మరి చంద్రబాబుగారు ప్రొజెక్ట్ చేసిన రూ.1,27,703 కోట్ల ఆదాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు సవరించినా, వాస్తవం చాలా దూరంలో ఉంది. ఈ ఏడాది బడ్జెట్ రివైజ్డ్ ఎస్టిమేట్‌లో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,12,349 కోట్లుగా చెప్పారు. మరి 10 నెలల్లో కేవలం రూ.75,964 కోట్లు వస్తే, మిగిలిన ఉన్న 2 నెలల్లో అది ఏకంగా రూ.1,12,349 కోట్లకు ఎగబాకుతుందా? ప్రభుత్వం ఆశించినట్లు ఈ రెండు నెలల్లో రూ.36,385 కోట్లు వస్తాయా? అంటే ఈ ఫిబ్రవరి, మార్చిలో రూ18,224 కోట్ల చొప్పున ఆదాయం వస్తుందా? ఆ ప్రకారం 139 శాతం ఎస్ఓఆర్ రావాలి. ఇది అంకెల గారడీ కాక మరేమిటి? ప్రజలను తప్పుదోవ పట్టించడమే కదా?.నాకు తెలిసినంత వరకు ఈ పది నెలల కాలానికి రూ.75,964 కోట్లు వచ్చిన పరిస్థితుల నేపథ్యంలో మిగిలి ఉన్న రెండు నెలలు కాలంతో కలిపి మొత్తం రూ.95 వేల కోట్లు వస్తే గొప్ప. కానీ, ఈ పెద్ద మనిషి మళ్లీ 2026--27 వచ్చే సరికి ఏం చెబుతున్నాడు! రాష్ట్ర సొంత ఆదాయాన్ని (ఎస్ఓఆర్) ఏకంగా రూ.1,37,320 కోట్లుగా చూపుతున్నారు. అంటే అది ఏకంగా 45 శాతం పెరుగుదల. అది సాధ్యమేనా?. గత బడ్జెట్‌లో కూడా ఇలాగే చూపిస్తే, వచ్చిన వృద్ధి రేటు కేవలం 3.4 శాతం మాత్రమే.

ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. 2025--26లో మొదటి 9 నెలల పన్నుల ఆదాయాన్ని, 2023--24 మా చివరి ఏడాదితో పోలిస్తే.. ఈ రెండేళ్లకు సంబంధించిన సీఏజీఆర్ (వార్షిక వృద్ధి రేటు) కేవలం 1.97 శాతం మాత్రమే.

**ఆదాయంలో అట్టడుగున ఆంధ్రప్రదేశ్:**

ఇంకా ఆశ్చర్యం ఏమిటో తెలుసా? కాగ్ డేటాను ఈ మధ్య కాలంలోనే అప్‌లోడ్ చేశారు. 23 రాష్ట్రాలున్న దేశంలో చంద్రబాబునాయుడు పరిపాలనలో ఉన్న మన రాష్ట్రం పరిస్థితి ఏమిటంటే, మనం 22వ స్థానంలో ఉన్నాం. అంటే చివరి నుంచి రెండో స్థానంలో ఉన్నాం. అంటే రాష్ట్రానికి సంబంధించిన రాష్ట్ర సొంత ఆదాయాలు, 2023--24 నుంచి ఇప్పటి వరకు రెండేళ్ల 9 నెలల్లో పెరుగుదల కేవలం 1.97 శాతం మాత్రమే. అలా దేశంలో అట్టడుగున 22వ స్థానంలో ఉన్నాం. చంద్రబాబునాయుడుగారి అసమర్థత, ఆర్థిక నిర్వహణకు ఇది సాక్ష్యం కాదా?. సొంత ఆదాయాల విషయంలో రాష్ట్రాలతో పోల్చినా లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆదాయాలు చూస్తే 9.64 శాతం పురోగతి ఉంటే, మన రాష్ట్ర పురోగతి 1.97 శాతమే. అంటే మిగతా రాష్ట్రాలకు కనీసం దరిదాపుల్లో కూడా లేం. కానీ చంద్రబాబు ఏమంటారు? జీఎస్డీపీలో మనం దూసుకుపోతున్నాం. దేశంకన్నా ఇంకా పైస్థానంలో ఉన్నాం అంటాడు. 2024--25లో 11.75 శాతంతో దూసుకుపోతున్నాం. దేశం ఎంత 9.8 శాతమే అంటాడు. మళ్లా ఏమంటాడు 2025--26లో రాష్ట్రం 10.75 శాతంతో దూసుకుపోతున్నాం. దేశం ఎంత కేవలం 8 శాతంతో ఉంది అంటాడు. మనం కేవలం 1.97 శాతం వృద్ధిరేటుతో ఉంటే, జీఎస్డీపీ వృద్ధి రేటు ఆయన చెప్పినట్లు ఏకంగా 11.75 శాతం, 10.75 శాతం ఏరకంగా నమోదవుతుంది? ఎవరి చెవిలో పువ్వు పెడుతున్నాడు ఈ మనిషి?.

# జగన్ ఒరిజినల్ నేరస్థుడు

వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నేరాలు చేయటం అలవాటుగా మారిన వ్యక్తి అని హోం మంత్రి అనిత ధ్వజమెత్తారు. ఆయనది ఒరిజనల్‌గా క్రిమినల్ మనస్తత్వమని, ఎప్పుడూ నేరపూరితంగానే ఆలోచిస్తారని మండిపడ్డారు. చేసిన నేరాల్ని కప్పిపుచ్చుకోవటానికి ఇతరులపై బురదచల్లటం జగన్ నైజమని ఆరోపించారు. ఈ క్రమంలోనే తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన మహాపాపం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు.. 35 ఏళ్లుగా ఎలాంటి మచ్చ లేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ గురువారం 3 గంటలపాటు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఏకబిగిన అబద్ధాలు చెప్పి గిన్నిస్ రికార్డు సాధించారని ఎద్దేవా చేశారు. హెరిటేజ్‌పై చేసిన అసత్య ఆరోపణలన్నిం టినీ తొలగించాలంటూ దిల్లీ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలి చ్చిందన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం లో అనిత గురువారం విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యాం శాలివీ..

**ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ నెయ్యి సరఫరా పచ్చి అబద్ధం**

'హెరిటేజ్ కంటే రెట్టింపు పాలు సేకరించే ఇందాపూర్ డెయిరీని హెరిటేజ్‌కు ఓ యూనిట్ అనటం జగన్ అజ్ఞానానికి నిదర్శనం. హెరిటేజ్ సంస్థ ఎప్పుడూ ఎవరికీ ట్యాంకర్లతో నెయ్యి సరఫరా చేయలేదు. కేవలం వినియోగదారులకే నేరుగా విక్రయిస్తుంది. ఇందాపూర్ డెయిరీ నుంచి చీజ్, పన్నీరు వంటివి హెరిటేజ్ కొంటుంది తప్ప ఇందాపూర్‌కు ఏమీ సరఫరా చేయదు. ఈ వాస్తవాల్ని తొక్కిపెట్టి ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ నుంచి నెయ్యి వెళ్తోందని, దాన్ని ఆ డెయిరీ తితిదేకు సరఫరా చేస్తోందంటూ జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. 2015లో కిలో నెయ్యి ధర రూ.280- రూ.300 ఉండగా దాన్ని 2026లో రూ.650కు ఎలా పెంచుతారని ప్రశ్నిస్తున్న జగన్.. భారతి సిమెంట్స్ ధర 2014-15లో ఎంత ఉండేది? ఇప్పుడెంత ఉంది? అంటూ భారతిరెడ్డిని అడగాలి. 2015లో పాలప్యాకెట్ ధర రూ.19 ఉంటే ఇప్పుడు రూ.40. పాల ధర పెరిగినప్పుడు నెయ్యి ధర పెరగదా? పాలే లేకుండా నెయ్యి తయారు చేసే టెక్నాలజీ సొంతం చేసుకున్న తాడేపల్లి ప్యాలెస్‌కు ఇవన్నీ ఎలా తెలుస్తాయి? తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేసి ఈ కేసులో నిందితుల జాబితాలో ఉన్న భోలేబాబా ఓరోగానిక్ డెయిరీకి, భోలేబాబా మిల్క్ ఫుడ్ ఇండస్ట్రీస్‌కి ఎలాంటి సంబంధమూ లేదు. భోలేబాబా మిల్క్ ఫుడ్ 2004లో ఏర్పాటైంది. భోలేబాబా ఓరోగానిక్ డెయిరీ 2020లో వైకాపా హయాంలో పెట్టారు. ఆ రెండు వేర్వేరు సంస్థలని కంపెనీ ఐడెంటిఫికేషన్ నంబర్లు, డైరెక్టర్ల వివరాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. ఐదేళ్లు సీఎంగా పనిచేసిన జగన్‌కు ఆ మాత్రం తెలీదా? డొల్ల కంపెనీలు పెట్టుకుని వ్యాపారం నడిపితే తెలివి ఇలాగే ఉంటుంది.

**లోకేశ్ సొంత డబ్బులతో క్రికెట్ చూడ్డానికి వెళితే మీకేం నొప్పి?**

మంత్రి నారా లోకేశ్ ఆయన సొంత డబ్బులతో ఫ్లైట్ టిక్కెట్ కొనుక్కొని, క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్తే మీకొచ్చిన నొప్పేంటి జగన్? లోకేశ్‌కు క్రీడాస్ఫూర్తి ఉంది కాబట్టే క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్లారు. ప్రపంచకప్ సాధించిన మహిళా క్రికెటర్లను ఇంటికి పిలిచి సత్కరించారు. జనాలు ఆయన్ను ఆదరించారు కాబట్టే ప్రజల కోసం పనిచేస్తూ ఆదివారం మ్యాచ్ చూడటానికి వెళ్లారు. మిమ్మల్ని (జగన్) జనాలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారు కాబట్టే ఇంట్లో కూర్చొని చూస్తున్నారు.

## జగన్ రెడ్డి గారూ... బడ్జెట్ గురించి, విమానాల గురించి మీరు మాట్లాడడమా?

ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై అధికార కూటమి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మాటలు 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని, అబద్ధాలకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. బడ్జెట్, విమాన ప్రయాణాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని సంగతి, తన సొంత పనుల కోసం ప్రజాధనాన్ని విమానాలకు దుర్వినియోగం చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం తాము చేస్తున్న పర్యటనలను 'జల్సాలు'గా అభివర్ణించడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

గత ఐదేళ్ల పాలనలో గారడీ లెక్కలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు తాము పారదర్శకంగా ముందుకెళుతుంటే, తప్పుడు లెక్కలతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'బటన్ నొక్కడం' పేరుతో ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో ప్రజల ముక్కు పిండి వసూలు చేసే రకం తమది కాదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి పైసా నేరుగా పేదవాడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదం టెండర్ల విషయంలో జరిగిన అపచారంపై సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మరల్చడానికే జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. 11 సీట్లకు పరిమితమైనా ఆయనలో అహంకారం కొంచెం కూడా తగ్గలేదని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక మీడియా ముందు సాకులు చెబుతూ ఏడవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు తమ తీర్పుతో ఎవరి స్థానం ఎక్కడో చూపించారని, ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని అచ్చెన్నాయుడు సూచించారు.

## కృత్రిమ మేధకు మానవ్ శక్తి

-మొదటిపేజీ తరువాయి

సృష్టించాల్సిన అవసరముంది. మనం సరైన ఉద్దేశంతో.. సరైన సమయంలో.. నిర్ణయాలు తీసుకున్నప్పుడే సరైన ఫలితం కనిపిస్తుంది' అని మోదీ స్పష్టం చేశారు. ఇండియా ఇంపాక్ట్ సమిట్‌ను గురువారం దిల్లీలోని భారత మండపంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐ సక్రమ వినియోగానికి 'మానవ్' విజన్‌ను ఆవిష్కరించారు. అనంతరం దేశాధినేతల ప్లీనరీలో ప్రసంగించారు. వేగంగా ఎదుగుతున్న ఏఐ టెక్నాలజీని ప్రజలే కేంద్రంగా ఉపయోగించుకునే వ్యవస్థలను తయారు చేయాలని, సార్వభౌమత్వం, సమ్మిళితత్వాలను గౌరవిస్తూ ఉపయోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఏఐ నైతికతలో కంపెనీలకు బాధ్యత ఉందని పేర్కొన్నారు. కొన్ని దేశాలు ఏఐని రహస్యంగా భావిస్తున్నాయని, కానీ దానిని అందరితో పంచుకుని ప్రపంచం మంచి కోసం ఉపయోగించాలని భారత్ భావిస్తోందని తెలిపారు.

**ఏఐకి భారత్ భయపడదు**

ఏఐకి భారత్ భయపడబోదని ప్రధాని స్పష్టం చేశారు. దానిని షేర్ చేసుకోవడం, ఓపెన్ కోడ్‌ల ద్వారా ప్రపంచానికి మంచి చేసేలా ఉపయోగించుకోవచ్చని నమ్ముతున్నామని తెలిపారు. ఏఐ విషయంలో సంక్షేమం, సంతోషం తమ బెంచ్‌మార్క్ అని, వీటికి భరోసా కల్పించడంలో ప్రజలు ఏఐకి డేటాగా, ముడి సరకుగా ఉండకూడదని స్పష్టం చేశారు.

టెక్నాలజీపై మానవ నియంత్రణ ఉండాలని ప్రధాని స్పష్టం చేశారు. ఉదాహరణకు జీపీఎస్‌నే తీసుకుంటే.. అది ఎటు వెళ్లాలో సూచిస్తుందని, తుది నిర్ణయం మాత్రం మనమే తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 'ప్రస్తుతం ఏఐని చూసి భయపడేవారు కొందరైతే.. దానిని అదృష్టంగా భావించేవారు మరికొందరు. భారత్ ఇందులో అదృష్టాన్ని, భవిష్యత్తునే చూస్తోంది' అని ప్రధాని స్పష్టం చేశారు.

పాఠశాలల సిలబస్‌ను రూపొందించినట్లే ఏఐని పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలని మోదీ అభిప్రాయపడ్డారు. అది కుటుంబానికి దారి చూపేలానూ ఉండాలని స్పష్టం చేశారు.

**చెల్లింపుల గతిని మార్చిన యూపీఐ**

దేశంలో యూపీఐ చెల్లింపుల సమర్థతను మోదీ ప్రస్తావించారు. క్లిష్ట సమయాల్లోనూ ప్రజలు సులభంగా చెల్లింపులు జరిపేలా భారత్ యూపీఐ ద్వారా భరోసా కల్పించిందని, డిజిటల్ అంతరాలను తొలగించిందని వివరించారు. ఇటీవలి సంవత్సరాల్లో మేం శక్తిమంతమైన డిజిటల్ ప్రజామౌలిక సదుపాయాల వ్యవస్థను నిర్మించామని, ఎందుకంటే టెక్నాలజీని శక్తిమంతమైన పరికరంగా కాకుండా.. సేవలకు మాధ్యమంగా వినియోగించుకుంటున్నామని ప్రధాని తెలిపారు.

## టెక్నాలజీ, మానవత్వం మిళితం కావాలి

-మొదటిపేజీ తరువాయి

ఏఐ సమిట్ ప్లీనరీలో మెక్రాన్ ప్రసంగించారు. 10 ఏళ్ల కిందట ముంబయిలోని వీధి వ్యాపారులు బ్యాంకు ఖాతాలు తెరవడం సాధ్యమయ్యేది కాదని, ప్రస్తుతం వారే తమ ఫోన్ల ద్వారా చెల్లింపులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఇది టెక్నాలజీ స్టోరీయే కాదని, నాగరికత స్టోరీ అని వివరించారు. ఏ దేశమూ సాధించలేని డిజిటల్ గుర్తింపును భారత్ సాధించిందని తెలిపారు.

గుటెరస్ సహా పలువురి హాజరు

## దేవీ లక్ష్యంగా కూంబింగ్

రాయపూర్, ఫిబ్రవరి 19: ఛత్తీస్ గఢ్ మళ్లీ భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో

మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో

ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## ఫుట్‌బాల్ ఆడుతూ ఎంపీ రికీ సింగ్కాన్ మృతి

ఆయన హఠాన్మరణం చెందారు. నేషనల్ మీడియా వివరాల ప్రకారం.. సింగ్కాన్ గురువారం (ఫిబ్రవరి 19) సాయంత్రం షిల్లాంగ్ సమీపంలోని మాన్షై మావియోంగ్‌లోని స్నేహితులతో ఫుట్‌బాల్ ఆడటానికి వెళ్ళాడు. మ్యాచ్ జరుగుతుండగా ఆకస్మాత్తుగా మైదానంలో కుప్పకూలిపోయినట్లు సమాచారం. వెంటనే అతన్ని వైద్య సహాయం కోసం మావియోంగ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జఎజ)కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చిక్సిత కోసం అక్కడి నుంచి జైవ్‌లోని డాక్టర్ హెచ్ గోర్డాన్ రాబర్ట్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రికీ ఆండ్రూ జె సింగ్కాన్ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. సింగ్కాన్ ఆకస్మిక మరణంపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో షిల్లాంగ్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి రికీ ఆండ్రూ జె సింగ్కాన్ అఖండ విజయం సాధించారు. మూడుసార్లు కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన విన్సెంట్ హెచ్ పాలాను 3.7 లక్షల ఓట్ల భారీ తేడాతో ఓడించారు.సింగ్కాన్‌ను మృతి పట్ల మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా సంతాపం తెలిపారు. సింగ్కాన్ అకాల మరణం బాధ కలిగించిందని అన్నారు. రికీ అంకితభావం గల నాయకుడని.. ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నేత అని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబం, స్నేహితులు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఆయనను నిబద్ధత కలిగిన ప్రజా ప్రతినిధిగా గుర్తుచేసుకుంటూ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## త్వరలో డీఎస్సీ

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయి. గతంలో మూడు నెలలకోసారి జీతాలిచ్చేవారు. ఇప్పుడు ఒకటో తేదీనే ఇస్తున్నాం. జీతాల పెంపు అంశాన్ని వచ్చే సమావేశంలో కేంద్రంతో చర్చిస్తాం' అని వివరించారు. కర్నూలు ప్రాంతంలో అవసరమైన మేరకు సీజనల్ వసతి గృహాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. 'యువగళం సందర్భంగా ఆదోని, ఆలూరు, మంత్రాలయం ఎంత వెనకబడి ఉన్నాయో ప్రత్యక్షంగా చూశా. కర్నూలు ప్రాంతానికి వచ్చే పరిశ్రమలకు అదనపు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. డీఎస్సీలోనూ కర్నూలు జిల్లాకు ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశాం. అయినా ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిష్పత్తి తక్కువగా ఉంది. ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం' అని హామీ ఇచ్చారు. కర్నూలులో క్లస్టర్ విశ్వవిద్యాలయానికి రూ.139 కోట్లు మంజూరయ్యాయని.. అందులో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చయ్యాయని మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ ఏర్పాటులో భాగంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి రూ.74.5 కోట్లు అవసరమని, వచ్చే విద్యా సంవత్సరంలో వాటిని మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నాళ్లీ ఉచిత పంపకాలు?

-మొదటిపేజీ తరువాయి

జీతాలు, ఉచిత పథకాల అమలు అన్న రెండు పనులు తప్పితే మూడోపని చేసే స్థితిలో ప్రభుత్వాలు లేవు. ప్రభుత్వ బాధ్యత ఇంతవరకేనా? ఉద్యోగావకాశాలు కల్పించి ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి కల్పించడం కాదా' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఎలక్ట్రిసిటీ ఎమెండ్‌మెంట్ రూల్స్-2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ దాఖలుచేసిన కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. 100 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా ఇచ్చేందుకు తమిళనాడు ప్రభుత్వానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.'సంక్షేమ పథకాల భారాన్ని ప్రభుత్వాలు స్వీకరించడం అన్నది ప్రజాప్రయోజనమా? విద్యుత్తు బిల్లులు చెల్లించే శక్తి ఉన్నవారికి, లేనివారికీ మధ్య తేడాను ఎలా గుర్తిస్తున్నారు? సంక్షేమ రాజ్యంగా అణగారిన వర్గాలు, అవసరమైన వారికి సాయంచేయడాన్ని ఎవరైనా అంగీకరించాల్సిందే. దాన్ని సమాజం కూడా స్వాగతించాలి. కానీ కొందరు వ్యక్తులు అన్నీ ఉండి కూడా తమకున్న పలుకుబడితో ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలు, ఉచితాలు మొదట తమ జేబుకే చేరాలంటున్నారు. ఇలాంటి విధాన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వాలు పునస్సమీక్షించాల్సిన సమయం ఆసన్నం కాలేదా? విద్యుత్ ఉత్పత్తి, సరఫరా మధ్య కొంత లాభం కూడా ఉండాలని కోర్టు చెప్పొచ్చు. ప్రజలకు విద్యుత్ అందించడానికి ఉత్పత్తి, సరఫరా కోసం విద్యుత్తు సంస్థలు ఎంత మొత్తమైతే ఖర్చుపెడుతున్నాయో కనీసం ఆ మేరకైనా చెల్లించమని అడగండి. అలాకాకుండా కొన్ని రాష్ట్రాల్లో అన్నీ ఉన్నవారికి కూడా ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. భూస్వాములకు కూడా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు' అని సీజేఐ అన్నారు.

# ప్రశ్నోత్తరాల సమయం ప్రజలకు అర్థం కావాలి



- స్పీకర్ రూలింగ్ కోరిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు.
- తెలుగు భాషా గౌరవాన్ని కాపాడాలి, సభా మర్యాదల పై ప్రత్యేక చట్టం తేవాలి.
- రాజధానిలో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి యార్లగడ్డ.

**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రులు ఇచ్చే సమాధానాలు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. మంత్రులు అవును, కాదు, ఉత్పన్నం కాదు అని చెప్పే సమాధానాలు సభలో ఉన్న వారికి అర్థమైనప్పటికీ, టీవీల్లో చూసే ప్రేక్షకులకు ప్రశ్న ఏమిటో తెలియక అయోమయం నెలకొంటోందని, దీని పై స్పీకర్ స్పష్ట మైన రూలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీరో అవర్ లో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రుల నుంచి సరైన స్పందన లేదా రిప్లైలు రావడం లేదని, దీనివల్ల తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారం పై స్పష్టత కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిలో మహనీయుల గుర్తింపు ఇచ్చేలా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, రవీంద్రనాథ్ ఠాగూర్, బంకించంద్ర చటర్జీ వంటి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ వ్యక్తులైన భోగరాజు పట్టాభి సీతారామయ్య, విశ్వనాథ సత్యనారాయణ వంటి సుమారు 30 నుండి 40 మంది ప్రముఖులను గుర్తించి, రాజధాని లోని పార్కులు లేదా ఇతర ప్రాంతాల వద్ద వారి విగ్రహాలను ప్రతిష్టించాలని విన్నవించారు. ఎన్.టి. రామారావు, పింగళి వెంకయ్య లకు భారతరత్న పురస్కారం దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. అలానే తెలుగు భాషా పరి రక్షణ, సభా మర్యాదలను కాపాడాలని, శాసనసభలో సభ్యులను అకారణంగా దూషించడం, బూతులు తిట్టడం వంటి చర్యలను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషను కాపాడటంలో భాగంగా గతంలో ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయం అయినప్పటికీ, ఇటువంటి దూషణలు భాషా గౌరవాన్ని తగ్గిస్తున్నాయని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన పేర్కొన్నారు. సభ కేవలం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు తావుండకూడదని యార్లగడ్డ స్పష్టం చేశారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ జన్మదిన వేడుక



**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం లోని, రావాడ పంచాయతీ గ్రామంలో సీతారాముల దేవాలయం కేంద్రంగా ధార్మిక జట్టు సభ్యులు కలిసి హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ పుట్టిన రోజు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కన్వీనర్ తోట రాము మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ యువతలో దేశభక్తి పెరిగి దేశం పట్ల, ధర్మం పట్ల శ్రద్ధ, భక్తి పెరగాలని, హిందూ ధర్మం కోసం పనిచేసే యువత తయారు అవాలని, పెద్దలు అందరూ కలిసి మన సంస్కృతి, సాంప్రదాయాలు, హిందూ ధర్మం పట్ల, దేవాలయాలు పట్ల భక్తి, శ్రద్ధలు చూపడం అందరూ కీ అలవాటు చేయాలన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫిబ్రవరి 19. (16301680) పుట్టారని, పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు, పాలకుడన్నారు. శివనేరి కోటలో జన్మించిన ఆయన, గెరిల్లా యుద్ధ తంత్రాలను ఉపయోగిస్తూ మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించారు.
1674 లో రాయగఢ్ లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకుని, స్వపరిపాలన, హిందూ సంప్రదాయాలను బలోపేతం చేశారు. శివాజీ జీవిత విశేషాలు:
జననం: ఫిబ్రవరి 19, 1630 (శివనేరి కోట, మహారాష్ట్ర).
తల్లిదండ్రులు: షాహాజీ భోంస్లే (తండ్రి), జీజాబాయి (తల్లి).
దాదాజీ కొండదేవ్ వద్ద యుద్ధ విద్యలు, రాజకీయాలు నేర్చుకున్నారు.
మొదటి విజయం: కేవలం 16 ఏళ్ల వయసులో తోరణ కోటను స్వాధీనం చేసుకుని తన విజయయాత్రను ప్రారంభించారు. శివాజీ జీవితంలో ముఖ్య మైన ఘట్టాలు: గెరిల్లా యుద్ధతంత్రం, మొఘల్, ఆదిల్షాహీ సైన్యాలను ఎదుర్కోవడానికి 'గెరిల్లా' యుద్ధ పద్ధతులను (మెరుపు దాడులు) ఉపయోగించారు. ప్రధాన కోటలు: రాజ్ గడ్, కొండన, పురందర్, రాయగడ్ వంటి కోటలను జయించి మరాఠా రాజ్య విస్తరణ చేశారు. మొఘలులతో పోరాటం: అఫ్జల్ ఖాన్ వధ, షాహిస్తా ఖాన్ పై మెరుపు దాడి, ఔరంగ జేబు పై ప్రతిఘటన ఆయన సాహసానికి నిదర్శనాలు.
పట్టాభిషేకం: 1674 లో రాయగడ్ కోటలో 'ఛత్రపతి'గా (శివాజీ మహారాజ్) కి పట్టాభిషేకం. పరిపాలన, వ్యక్తిత్వం: అష్టప్రధాన మండలి, పరిపాలన కోసం 8 మంది మంత్రులతో అష్ట ప్రధాన మండలిని ఏర్పాటు చేశారు.
నిష్పాక్షిక పాలన: కులమతాలకు అతీతంగా, స్త్రీల గౌరవాన్ని కాపాడే పాలకుడిగా పేరు తెచ్చుకున్నారు.
నౌకాదళం: బలమైన నౌకాదళాన్ని నిర్మించి 'భారత నౌకాదళ పితామహుడి'గా (ఫాదర్ అఫ్ ఇండియన్ నేవీ) గుర్తింపు పొందారు.
మరణం: 3 ఏప్రిల్ 1680 న అనారోగ్యంతో రాయగఢ్‌లో మరణించారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక యోధుడు మాత్రమే కాదు, గొప్ప పరిపాలనాదక్షుడు, ధర్మపరుడు, మరియు దేశభక్తికి ప్రతీకగా నిలిచారు.
ఈకార్యక్రమంలో పెద్దలు మరిస బుల్లబ్బయ్య, తోట పవన్ కుమార్, చేవాకుల అచ్చిబాబు, కావలి కిరణ్, కావలి అరవింద్, మాతృమూర్తులు మరిస పుష్ప, చుక్క పుష్ప, తోట రవణమ్మ, యమ్ రవణమ్మ, మరిసి రవణమ్మ, కావలి కాసులమ్మ, కె కాసులమ్మ, ఎం నాగమణి, చేవాకుల జానకి, కోన లక్ష్మి, టి మంగమ్మ, ఎస్ ఎస్ ఎఫ్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మోటూరు సన్యాసి నాయుడు, వియ్యపు చిన్నా




**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** మండలం లోని రావాడ గ్రామ పంచాయతీ శివారు గొల్ల గరువు గ్రామం వరకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ గ్రాంట్ 15 లక్షలు రోడ్డు మంజూరు చేసిన పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసిన గ్రామస్తులు. గురువారం రావాడ గ్రామ పంచాయతీ గొల్లగరవు గ్రామం వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డుకు గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా ముఖ్య అతిదులుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయింపు చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి మారు పేరుగా నిలిచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట బాబురావు (వార్డు మెంబర్), సాలపు రమణ (సీనియర్ టిడిపి నాయకులు), మోటురూ అప్పారావు (మాజీ విశాఖ డైరీ సొసైటి చైర్మన్), మోటు సూరిబాబు (సీనియర్ టిడిపి నాయకులు), మరిసా మాణిక్యం, మోటూరు వెంకటిదుర్గా, కావలి సాయి, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ అనురాధ, శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జువ్వమాంబ అమ్మవారి నాల్గవ వార్షికోత్సవాన్ని భక్తులు జయప్రదం చేయాలి

**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** మండలం లోని కన్నూరు పంచాయతీ మడక పాలెం గ్రామంలో వేంచియున్న ఉన్న జువ్వమాంబ అమ్మవారి నాల్గవ వార్షికోత్సవము సందర్భముగా తేదీ 21 శనివారం నాడు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. కావున భక్తులు, గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల పురజనులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, అమ్మ వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, అమ్మవారి యొక్క కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. అదే రోజున దర్శనం కోసం విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థం మడకపాలెం బీజీవై మినీ బాయ్స్ వారి ఆర్థిక సహాయంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే సాయంత్రం 6 గంటల నుండి తాడిపెద్దు సేవా గరిడి కార్యక్రమం ప్రదర్శింపబడును. ఈ సేవా గరిడీ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన జువ్వమాంబ అమ్మవారి ఆలయ స్థలదాత అయినటువంటి కీర్తిశేషులు సేనాపతి కొండడు అప్పారావు జ్ఞాపకార్థం వారి కుమారులు 18,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉన్నారు. అలాగే తేదీ 24 మంగళవారం నాడు అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమం గొప్ప ఘనంగా జరుపబడును. పండుగ రోజు మధ్యాహ్నం మంగళవారం నాడు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరుచున్నాము. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి నక్కరాజు శివ కూరగాయలు నిమిత్తం 8,000 రూపాయలు విరాళంగా ఇచ్చి ఉన్నారు. అదేవిధంగా పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయంలో మడక బుచ్చులు, కొండోజి కుమారుడు మడక జనార్ధన్ రావు 1,5000 రూపాయలు వెచ్చించి ఎలక్ట్రికల్ డ్రమ్స్ విరాళముగా ఇచ్చి ఉన్నారు. అలాగే మంగళవారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం, అనుపు మహోత్సవములు జరుపబడును. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది, అమ్మవారి వార్షికోత్సవము, పండుగ కార్యక్రమాలకు సహకరిస్తున్న భక్తులందరికీ ఆ జువ్వాలమ్మ ఆశీస్సులు కృపాకటాక్షములు చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలియజేస్తున్నారు.



## కాలుష్య సమస్యల పై అసెంబ్లీలో ప్రస్తావించిన పంచకర్ల రమేష్ బాబు




**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** శాసనసభ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం జరిగిన జీరో అవర్లో పెందుర్తి నియోజకవర్గం పరిధి లోని పరవాడ మండలంలో కొనసాగుతున్న కాలుష్య సమస్యల పై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
మండలం లోని ఎన్టిపిసి, హిందూజా, ఫార్మాసిటీ కంపెనీలతో గాలి, నీరే కాకుండా ఇప్పుడు రహదారి కాలుష్యం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వాహనాలు ద్వారా పరవాడ, లంకెలపాలెం రోడ్డు సమీపం లోని ప్రజలు నరక యాతన పడుతున్నారని సభకు వివరించారు. దీని పై ఇప్పటికే నాలుగు సార్లు సభలో ప్రస్తావించానని, దురదృష్ట వశాత్తు ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆయా కంపెనీలు ప్రత్యేక రోడ్డు ను ఏర్పాటు చేసుకొని వాహనాల రాకపోకలకు నిర్దేశించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా 50 శాతానికి పైగా కాలుష్య సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు.
దీని పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అసెంబ్లీ సభా వేదికగా కోరారు.

## ఘనంగా అప్పలనరసింహ జయంతి వేడుక





**మునగపాక, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** మండలం లోని నాగులపల్లి గ్రామంలో కీర్తిశేషులు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ వుడా చైర్మన్ పెదకం శెట్టి అప్పల నరసింహ 90 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమావేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో వేగి సోమేశ్వరరావు, పి. రాజు నాయుడు, పలమర్శెట్టి నాగు, ఉప సర్పంచ్ గోసాల గోవింద్, స్కూల్ కమిటీ చైర్మన్ పలమరశెట్టి నూకాలయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేటి ఆదినారాయణ, పంచాయతీ వార్డు నెంబర్లు రంగాల మురళి, రాకెట్ శ్రీను, కోరుబిల్లి రామప్పారావు, పెంటకోట శివ, మల్ల అప్పల నాయుడు, మహారామేశ్వర రావు, ఓరిగంటి భాస్కరరావు, కొణతాల రమేష్, పిచ్చుక ఈశ్వరరావు, అడపా నరేంద్ర, దొడ్డి వెంకట అప్పారావు, భీమశక్తి భాస్కరరావు, సరైన సత్యనారాయణ, పెంటకోట శ్రీను, బి. రాజు, నేల పిల్లి రాజు, శివ అప్పల నరసింహ జయంతి వేడుకలు పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న బాల బ్రహ్మనంద సరస్వతి







**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెం లో వెలిసి యున్న నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం ఇచ్చాపురం నైమిశారణ్య వారాహి పీఠాధిపతి బాల బ్రహ్మనంద సరస్వతి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదంలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ మండపంలో బ్రహ్మనంద స్వామి శ్రీదేవి భాగవత తత్వ ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి, భక్తులు పాల్గొన్నారు.

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

# ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ బందొబస్తును పర్యవేక్షించిన కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి.







**విశాఖపట్నం, పెన్ సత్తా, పిబ్రవరి 19:**పార్క్ హోటల్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ మధ్య నిర్వహించిన ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ కు పటిష్ట పోలీసు బందొబస్తు చర్యలను చేపట్టి, ట్రాఫిక్ నిర్వహిస్తున్న తీరును ఆయా ముఖ్య కూడళ్లకు వెళ్లి స్వయంగా పరిశీలించిన సీపీ. హోల్డింగ్ పాయింట్స్, కట్ ఆఫ్ పాయింట్స్, బీచ్ ఎంక్లోజర్స్, పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి, సదరు ప్రాంతాలలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసశారు. నగరంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ ను నగర పరిస్థితులకు అనుగుణంగా, ఎంతో పగడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం డ్రోన్లతో, సీసీటీవీ కెమెరాలతో, బాడీ వార్న్ కెమెరాలతో కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ యెటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతముగా భద్రత కల్పించడం జరిగినది. ముఖ్యముగా సీపీ చొరవతో కమాండ్ అండ్ కంట్రోల్ నందు సీసీటీవీ నిఘా తో పాటుగా, బాడీ వార్న్ కెమెరాస్ తో నిఘా, ప్రత్యేకంగా ట్రాఫిక్ కు, ఈ పాత్ యాప్ కు, యూ.హెచ్.ఎఫ్ కు, డ్రోన్ కు, సెక్యూరిటీ కు, సోషల్ మీడియాకు డెస్క లను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు అస్త్రం యాప్ ను వినియోగించడం వంటి పలు చర్యలు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎటువంటి అవరోధాలు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగినది. ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ ను విజయవంతము చేస్తూ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు. పోలీసులకు పూర్తిగా సహకరించి ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ విజయవంతం చేయడంలో భాగమైన నగర ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి కృతజ్ఞతలు తెలియజేసారు.

## సిఎంఆర్ కాలనీ లో చోరీ



**చేగుంట : పెన్ సత్తా, పిబ్రవరి 19:**చేగుంట మండల కేంద్రంలో గల సీఎంఆర్ కాలనీ, డబల్ బెడ్ రూమ్ లో, ఫోర్త్ బ్లాక్లో నివసిస్తున్న, మాడి, నర్సింలు తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉండేవాడు, తమ బంధువుల పెళ్లి ఉందని ఊరికి వెళ్ళాగా ఇంట్లో ఎవరు లేని సమయంలో, దొంగలు


ఇంటి తలపులు పగలకొట్టి బీరువాలో ఉన్న డబ్బులు, బంగారం రెండు పట్టు చీరలు ఎత్తుకెళ్లినట్టు వారు తెలిపారు, ఇట్టి విషయం పై నర్సింలు చేగుంట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసుతున్నట్లు, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## దీనస్థితిలో ఉన్న వృద్ధులకు ఆసరా .



**చింతకాని పెన్ సత్తా, పిబ్రవరి 19:ప్రతినిధి.**చింతకానిమండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన శ్రీ రాచబంటి నారాయణ దీన స్థితిలో ఉండి గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమై ఉంటున్న విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన శ్రీ కన్నేటి శ్రీనివాసరావు - బేబీ పుణ్య దంపతులు శ్రీ రాచ బంటి నారాయణ కి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో శ్రీ రాచ బంటి కొండల్ రావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అధికారికే నిబంధనలు వర్తించవా..?



● G+2 పర్మిషన్‌తో G+4 నిర్మాణం..

**రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల, పెన్ సత్తా, పిబ్రవరి 19:**ఆదిభట్ల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో ఓ ప్రభుత్వ అధికారి నిర్మాణం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. జి+2 (గ్రౌండ్ ప్లస్ టూ) అనుమతితో జి+4 నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గృహ నిర్మాణానికి తీసుకున్న అనుమతితో హాస్టల్ భవనం నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. నిర్మాణం ప్రారంభం నుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. "సాధారణ ప్రజలు చిన్న మార్పులు చేసినా నోటీసులు ఇస్తారు. కానీ ఒక ప్రభుత్వ అధికారిపై మాత్రం ఎందుకు మౌనం?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వానికి ఆదాయ నష్టం?

నిబంధనల ప్రకారం అదనపు అంతస్తులు నిర్మించాలంటే సంబంధిత శాఖల అనుమతులు, అభివృద్ధి ఛార్జీలు, మార్పు ఫీజులు చెల్లించాలి. అవి లేకుండా నిర్మాణం జరిగితే ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టినట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

అధికారుల మౌనం ఎందుకు?

శంషాబాద్ జోన్ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంలో నిర్మాణ అనుమతుల పర్యవేక్షణ బాధ్యత స్థానిక మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులదే. అయితే ఇప్పటివరకు స్పష్టమైన వివరణ రాకపోవడం సందేహాలకు తావిస్తోంది.

ఏసీపీ స్పందిస్తారా?

ఈ వ్యవహారంపై ఆదిభట్ల సర్కిల్ ఏసీపీ స్పందించి విచారణకు ఆదేశిస్తారా? లేక అధికార వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. ప్రభుత్వ అధికారిగా ఉండి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించడం ఎంతవరకు సమంజసం? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది.

## ఇబ్రహీంపట్నంలో మరో కౌన్సిలర్‌పై ఆరోపణలు..

**ఒకే వ్యక్తికి మూడు ఓటర్ కార్డులా? ఎన్నిక రద్దు చేయాలని డిమాండ్..**



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, పెన్ సత్తా, పిబ్రవరి 19::**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 21వ వార్డు కౌన్సిలర్ ఎన్నికపై వివాదం చెలరేగింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి చిలుకల బుగ్గరాములు పై చట్టవిరుద్ధంగా ఎన్నికైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 21వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి సంతోష్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కు ఫిర్యాదు చేస్తూ, బుగ్గరాములు ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసిన వ్యక్తి అని, అలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎలా పోటీ చేసి గెలిచారని ప్రశ్నించారు. ఒకే వ్యక్తికి మూడు వేర్వేరు ఓటర్ కార్డులు ఉండటం నేరమా కాదా? అనే అంశంపై అధికారుల స్పష్టమైన సమాధానం కావాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో ద్వంద్వ నమోదు ఉండడం ఎన్నికల చట్టాలకు విరుద్ధమని, దీనిపై సమగ్ర విచారణ జరిపి ఎన్నికను రద్దు చేయాలని కోరారు. ఈ ఆరోపణలపై స్పందించిన స్థానికులు, "సాధారణ ఓటరు పేరు రెండుసార్లు నమోదైతే వెంటనే తొలగిస్తారు. అయితే ప్రజాప్రతినిధి విషయంలో ఎందుకు నిర్లక్ష్యం?" అని ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ కార్యాలయం విచారణ చేపట్టే అవకాశముందని సమాచారం. ఆరోపణలు నిజమైతే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇబ్రహీంపట్నం రాజకీయాల్లో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది. అధికార యంత్రాంగం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వార్డు సభ్యులు బొమ్మరబోయిన రవలి రవి



**పెన్ సత్తా, పిబ్రవరి 19::**పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన ఎండీ నాసర్ కుటుంబానికి గురువారం రోజున గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు సభ్యులు బొమ్మరబోయిన రవళి రవి 25 నెస్త్ర ల బియ్యం,5 నెస్త్ర ల వంట నూనే అందచేశారు అనంతరం వారికి మనోధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరబోయిన రవి, మండల కాంగ్రెస్ పార్టీ వాజ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు కొండా అనిల్, కార్యదర్శి చాట్ల లచ్చినారీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఒలిమియా, గ్రామ ఒ౩ సెల్ అధ్యక్షులు గద్దల సుధాకర్, యూత్ అధ్యక్షులు గాదేరాజు వెంకటేష్,బోధేపల్లి సందీప్, బొమ్మెరబోయిన మహేందర్, గద్దల అశోక్, గాదేరాజు రోహిత్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న కళ్యాణోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీడీవో నాయకులు, అధికారులతో సమీక్ష






**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ఎంపీడీవో బి. చైతన్య పరిశీలించారు. ఈనెల 27న జరిగే స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఏషియన్ పెయింట్స్ సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తున్న పుష్కరణి ( బంధుర సరస్సు ) పెద్ద చెరువు కాలువ పూడికతీత వంటి పనులను ఆమె పరిశీలించారు. అనంతరం స్వామివారి ఆలయ ప్రాంగణంలో స్థానిక నాయకులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, రథోత్సవ కార్యక్రమానికి మాడవీధుల్లో విద్యుత్ వైర్లు సరిచేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నక్కపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్స్ కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు నాయకులు జగదీష్, శ్రీనివాసరాజు, తోలేటి శ్రీను తదితరులు ఉన్నారు.

## వేంపాడు లో అనంతలక్ష్మి సేవా సంస్థ పరీక్ష కిట్లు పంపిణీ



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడులో పదవ తరగతి విద్యార్థులకు అనంతలక్ష్మి సేవా సంస్థ పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. గురువారం పది పరీక్షలకు హాజరవుతున్న 92 మంది విద్యార్థినీ,విద్యార్థులకు విజయవాడకు చెందిన అనంతలక్ష్మి సేవా సమితి చైర్మన్ పెనుమత్స అప్పలరాజు పరీక్షలకు అవసరమైనటువంటి కిట్స్ ని విద్యార్థులందరికీ అందజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆనంతలక్ష్మి సేవా సంస్థ యాజమాన్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.వరలక్ష్మి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయినంపూడి మణిరాజు పేర్రాజు(బాబులు) పాఠశాల చైర్మన్ కమిడి బాబూరావు,పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తహసిల్దార్ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన వీసం



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 19:** నక్కపల్లి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన దరావత్ శ్రీను ని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి తాసిల్దార్ శ్రీను ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరిస్తూ పార్టీలకతీతంగా పనిచేసే మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేబాక సర్పంచ్ సాది రెడ్డి శ్రీను, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు పలువురు నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొంకనపు శంకరయ్య కుటుంబానికి బి ఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం



పెన్ సత్తా, ఫిబ్రవరి 19:పారుపల్లి గ్రామానికి చెందిన కొంకణపు శంకరయ్య స్వర్గస్థులు ఐనారు వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ వారి కుటుంబానికి మనోదైర్యం కల్పించాలని కోరుతూ వారి యొక్క కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి ఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య,లగ్గాని రమేష్, బూడిద రాములు, బిజ్జాల సోమరాజు, ఆముదాల సత్తిరెడ్డి, మస్కపురం సంతోష్, లగ్గాని సోమేశ్, దయ్యాల బీరయ్య, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో నాగులవంచ విద్యార్థుల ప్రతిభ......



చింతకాని పెన్ సత్తా, ఫిబ్రవరి 19:ఖమ్మం జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అన్ని విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఘన విజయం సాధించారు.వ్యాసరచనలో డి. హాసిని, పోస్టర్ పెయింటింగ్‌లో బి. ఇందు, రంగోళిలో బి. ఇందుమతి ప్రథమ స్థానాలు పొందారు. క్విజ్ పోటీల్లో ఎం. రాకేష్, జి. గణేష్, ఏ. గంగోత్రి బృందం ప్రథమంగా నిలిచింది. గ్రూప్ డాన్స్ విభాగంలో నాగవేణి, నివేదిత, అఖిల, శ్రీవిద్య, కార్తిక, వెన్నెల బృందం విజయం సాధించింది.విజేత విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు, షీల్డులను బహుకరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలో క్రమశిక్షణతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే శీతాకాల ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు క్యాంపు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యతో పాటు సమాజ సేవను కూడా అభ్యసించి సేవా భావన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్టూడెంట్ కౌన్సిలర్ వెంకటరెడ్డి క్రమశిక్షణతో నిరంతర విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆళ్ల వరప్రసాద్, ఎస్.కె. అయూబ్, ఐ. కృష్ణార్జున రావు, సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎం. రాంబాబు, బి. నాగేశ్వరరావు, ఎం. వీరాంజనేయులు, కే. ఐలేశ్వర్, ఉష, యశోద, వేణుగోపాల్, సాయిచరణ్, సూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ప్రారంభం

- చేగుంట మండల ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు
- మాజీ సర్పంచ్, కొండి మల్లేశం



చేగుంట పెన్ సత్తా, ఫిబ్రవరి 19:: అల్లాను ఆరాధిస్తూ మీరు చేసే ఉపవాస దీక్ష తో అన్నింటా, అందరికి మంచి జరగాలి. పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన, పొలంపల్లి మాజీ సర్పంచ్ కొండి మల్లేశం,
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లి రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ వారు కోరారు,

# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు
- వందమంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ




ఖమ్మం: పెన్ సత్తా, ఫిబ్రవరి 19:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో..: మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవికుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి.

వలిగొండ మండలం పెన్ సత్తా, ఫిబ్రవరి 19:.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం
ఈరోజు భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి రవి శ్రీవాణి నూతనంగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వలిగొండకు వచ్చిన సందర్భంగా వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారులు శీలం స్వామి, పబ్బు శ్రీధర్



తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ చిన్నారుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఫిబ్రవరి 19: దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఫిసికల్ ఎడ్యుకేషన్ , దోమలగూడ లో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు.
రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు . శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.
ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు . విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.
రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలం మండలానికి చెందిన జైష్ణవి డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి సాధించగా, అదే మండలానికి చెందిన చాతుర్య ద్వితీయ స్థానం పొందారు. దమ్మపేట మండలం నుండి శశిముఖ శ్రీ హర్షవర్ధన్ 50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతి సాధించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసిఫ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించగా, చరణ్ డిస్కస్ త్రోలో ద్వితీయ బహుమతి సాధించారు. లక్ష్మీదేవిపల్లి మండలం నుండి అనురాధ లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి పొందారు. చుంచుపల్లి మండలం నుండి సాయిచరణ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన భవాని లెమన్ అండ్ స్పూన్ పోటీలో ద్వితీయ బహుమతి, అనిత తృతీయ బహుమతి సాధించారు.
మొత్తం నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ, మూడు తృతీయ స్థానాలతో జిల్లా దివ్యాంగ విద్యార్థులు 11 పతకాలను సాధించి విశేష ప్రతిభ చాటారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు యస్.కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కమిటీలో టీజేఏ యూనియన్ కి స్థానం పట్ల హర్షం

కమిటీలో మీడియం డైలీ పేపర్ స్థానంలో విజయ క్రాంతి కి అవకాశం ఇవ్వాలని కలెక్టర్ కి వినతి



పెన్ సత్తా, ఫిబ్రవరి 19: రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ కమిటీలో టీజేఏ యూనియన్ కి స్థానం కల్పించడం పట్ల తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. అదేవిధంగా కమిటీలో మీడియం పేపర్ నుండి సభ్యునిగా విజయ క్రాంతి పేపర్ కు అవకాశం కల్పించాలని టి జె ఏ జిల్లా కమిటీ గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరండం అందజేశారు అనంతరం డిపిఆర్ఓ ను కలిసి అక్రిడిటేషన్ జారీ విధి విధానాలు గురించి చర్చించడం జరిగింది. టీజేఏ అధ్యక్షుడు జి. నాగ స్వామి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ అక్రిడిటేషన్ తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో టి జె ఏ జిల్లా అధ్యక్షులు జి నాగస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ గంగాధర్, జనరల్ సెక్రటరీ మత్తి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పాషా, జిల్లా నాయకులు పి రాము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య




చేగుంట: పెన్ సత్తా, ఫిబ్రవరి 19:చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామానికి చెందిన, కొటారి స్వామి వయస్సు (30) సంవత్సరాలు తండ్రి కిష్టయ్య, స్వామి, వృత్తి బైక్ మెకానిక్, గ్రామం చిన్న శివనూర్, తనకు వివాహం అయితలేదని కలత చెందుతూ, అలానే వారి యొక్క భూమి మార్పిడి కావడం లేదని తరచూ బాధపడుతూ ఈ రెండు విషయాలలో బాధపడుతూ ఉండేవాడు అట్టి విషయాల్లో మనస్థాపం చెంది, బుధవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, ఇట్టి విషయంలో మృతుని తల్లి కొటారి వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినది,

## ఫోన్ పేలో లంచాలు తీసుకుంటున్న విద్యుత్ అధికారులు

- TGSPDCLలో పలువురు ఇంజనీర్ల పై సస్పెన్షన్ వేటు
- మొత్తం 8 మందిాాణజు,ాాజు, సబ్ ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు

పెన్ సత్తా, ఫిబ్రవరి 19: వివిధ అంశాల్లో ఫోన్ పే వంటి డిజిటల్ మార్గాల్లో లంచాలు తీసుకున్నట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడి ఇంజనీర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇటీవల పెద్ద ఎత్తున సంస్థలకు వ్యతిరేకంగా ధర్నా చేయడంతోనే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటున్న ఉద్యోగ సంఘాలు



Statement of corruption charges Proved by CVO (Anti Brib...

| Sl. No. | CVO. Ref FILE.NO. | Employee Name | Nature of Allegation |
|---|---|---|---|
| 1 | Lr. No. 10/Anti Bribe /CVO/TGSPDCL/2024, Dt. 18.09.2024 142-C4/2024 | Sri R. Ananda Reddy, ADE/OP/Bhongir EMP ID. 1074200 Yadadri | for issuing the power supply connection of EV charging stations in BPCL Petrol Pumps in Bhongir Corruption Charges Proved |
| 2 | Lr.No.144/Anti-Bribe/CVO/TGSPDCL/2025, Dt:30.09.2025 232-C2/2025 | Chinna Subba Rayudu, AE/OP/Shanthinaar EMP ID. 1074495 Gadwal | towards demand and accepted bribe amount of Rs.25,000/- in Gadwal Circle Corruption Charges Proved |
| 3 | Lr.No.101/Anti Bribe/ CVO/ TGSPDCL/2024, Dt.28.11.2024 340-C5-2024 | Sri Shahbaz Ahmed, AE/Operation/Bhagyanagar section Medchal | Allegations of corruption and irregularities against Sri Shahbaz Ahmed, AE/Operation/Bhagyanagar section Corruption Charges Proved |
| 4 | Lr. No. 157/Anti-Bribe/CVO/TGSPDCL/2025, Dt.18.10.2025 26-C7/2025 | G. Mahdusudhan Sub-Eng./ Commercial Section/ Opn/ Sangareddy Circle Sangareddy | towards Corruption and Misconduct Corruption Charges Proved |
| 5 | Lr. No. 108/Anti Bribe /CVO/TGSPDCL/2024, Dt. 11.12.2024 203-C4/2024 | Sri Jillapalli Srinivas, Lineman of choutuppal Emp I.D.No.1076616 Yadadri | For taking an amount of Rs.45,000/- from the consumer on the pretext of execution of work i.e., Sanction of electricity connection with 5 HP load 3 Phase without any departmental sanction in Yadadri Circle Corruption Charges Proved |
| 6 | Lr.No.161/Anti-Bribe/CVO/TGSPDCL/2025, Dt:20.01.2026 18-C2/2026 | Shaik Shavali, LM/OP/Alwalpad Gadwal | towards demanded and accepted bribe amount of Rs.2,500/- in Gadwal Circle Corruption Charges Proved |
| 7 | Lr.No.62/Anti Bribe/CVO/TGSPDCL /2024, Dated:28.11.2024 355-C5-2025 | Sri Dappu Anjilaiah, Junior Lineman of Juntupally village Cybercity | Allegations against Sri Dappu Anjilaiah, Junior Lineman of Juntupally village – Vigilance Enquiry Report - Departmental action – Reg. Corruption Charges Proved |
| 8 | Lr.No.183/Anti Bribe/CVO/TGSPDCL, 2025, dt:19.12.2025 16-C1-2026 | Sri Md. Khaleel, Artisan Grade-III/ Malakpet Section Hyderabad South | Allegations of corruption against Sri Md. Khaleel, Artisan Grade-III of Malakpet Section - Vigilance Enquiry report – Departmental action Corruption Charges Proved |

## ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవుల యొక్క తపస్సుకాలం (దీక్షలు ) ప్రారంభం .



చింతకాని పెన్ సత్తా, ఫిబ్రవరి 19: ప్రతినిధి.ఈ యొక్క దీక్షలు 40 రోజులు పాటు గుడ్ ఫ్రైడే తో ముగియను.ఇందులో భాగంగా చింతకాని కేంద్రం లో ఉన్నటువంటి ఆర్ సి ఎం చర్చ్ లో ఫాదర్ శౌరి ఆధ్వర్యంలో ప్రార్థన కూడికలు నిర్వహించి, ఈ సందర్భంగా ఫాదర్ శౌరి ఉపదేశిస్తూ ఈ యొక్క భూమి మీద ఉన్నటువంటి ప్రతి ఒక్క మనిషి ప్రేమ,శాంతి అను గుణాలు కలిగి ఉండాలని కొనియాడారు.
అనంతరం భక్తులు అధిక సంఖ్యలో దీక్షలు తీసుకోని దీక్షలు ప్రారంభించడం జరిగింది.

## ముచ్చటగా మూడోసారి..
## టాటా బోర్డ్ చైర్మన్‌గా మళ్లీ ఎన్.చంద్రశేఖరన్!




టాటా సన్స్ చైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్ మరో ఐదేళ్లపాటు కొనసాగే అవకాశం ఉంది. ఫిబ్రవరి 24న జరగనున్న టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఆయనకు మూడోసారి బాధ్యతలు అప్పగించే ప్రతిపాదనకు ఆమోదం లభించవచ్చని వార్తలు వస్తున్నాయి. బోర్డు ఆమోదం తెలిపితే.. చంద్రశేఖరన్ 2032 వరకు చైర్మన్‌గా కొనసాగుతారు. ఆయన ప్రస్తుత రెండవ పదవీ కాలం ఫిబ్రవరి 2027తో ముగియనుంది. టాటా గ్రూప్ నిబంధనల ప్రకారం ఎగ్జిక్యూటివ్ పదవులకు రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లు మాత్రమే. అయితే, చంద్రశేఖరన్ 2028లో 65 ఏళ్లకు చేరుకుంటారు. కాబట్టి ఆయన కొనసాగింపు కోసం బోర్డు ప్రత్యేక మినహాయింపు ఇవ్వనుంది. మెజారిటీ వాటాదారు అయిన టాటా ట్రస్ట్స్, ముఖ్యంగా చైర్మన్ నోయెల్ టాటా, చంద్రశేఖరన్ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నట్లుగా సమాచారం. సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (ఇవి), ఎయిరిండియా పునరుద్ధరణ కోసం టాటా గ్రూప్ ప్రణాళిక చేసిన 120 బిలియన్ల డాలర్ల పెట్టుబడులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయన లీడర్‌షిప్ అవసరమని బోర్డు భావిస్తోంది.

## అందరికీ అందుబాటులో ఎఐ





భారత్‌లో రైతులకు ఏఐ అండగా నిలుస్తోందని.. గతంలో ఉన్న భాషా అడ్డంకులకు చెక్ పెట్టామని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తెలిపారు. ఇవాళ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వేసవిలో భారత ప్రభుత్వం లక్షలాది మంది రైతులకు ఏఐ ఆధారిత వాతావరణ అంచనాలను పంపిందని తెలిపారు. గూగుల్ అభివృద్ధి చేసిన న్యూరల్ జీసీఎం మోడల్ సహాయంతో ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. దీంతో వాతావరణ మార్పులను ముందే పసిగట్టి పంటలను కాపాడుకునే అవకాశం రైతులకు లభించిందని పిచాయ్ తెలిపారు. ఏఐ అందరికీ అందుబాటులో ఉండాలన్నది గూగుల్ లక్ష్యమని సుందర్ పిచాయ్ అన్నారు. గూగుల్ త్వరలోనే ఫుల్‌స్టాక్ ఏఐ హబ్‌లు ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఘనాలోని విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి 20కి పైగా ఆఫ్రికన్ భాషలలో పరిశోధనలు, ఓపెన్ సోర్స్ టూల్స్‌ను విస్తరిస్తున్నామని తెలిపారు. భారతీయ భాషల్లో కూడా ఇటువంటి పురోగతికి ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, ఆర్థిక అవకాశాల మెరుగుదలకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనమని, సాంకేతికత అందించే ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వ్యక్తికీ అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. సాంకేతికత అద్భుతమైన ప్రయోజనాలను తెస్తుందని, కానీ అవి అందరికీ అందుబాటులో ఉండేలా విస్తరించజేయాలని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.

## తగ్గిన బంగారం దిగుమతులు..
## వెండి 56 శాతం జంప్



బంగారం, వెండి ధరలు పెరుగుతున్నప్పటికీ మనదేశంలో వీటికి గిరాకీ ఏ మాత్రం తగ్గట్లేదు. భారీ ధరల కారణంగా బంగారం విషయంలో ప్రాలు, ఇన్వెస్టర్లు కొంత తక్కువ ఆసక్తి చూపిస్తున్నప్పటికీ, వెండి విషయంలో పెద్ద ఎత్తున కొనుగోళ్లను కొనసాగిస్తున్నారు.తాజాగా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. దీని ప్రకారం, గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో బంగారం దిగుమతులు 18.3 శాతం తగ్గి 522 టన్నులకు చేరింది. విలువ పరంగా దిగుమతుల బిల్లు 1.8 శాతం పెరిగి 49.4 బిలియన్ డాలర్లు(రూ. 4.48 లక్షల కోట్ల)కు చేరింది. ఇదే సమయంలో బంగారం ధరలు దాదాపు 25 శాతం మేర పెరిగాయి. అధిక ధరల కారణంగానే దిగుమతులు తగ్గాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, వెండి విషయంలో గణాంకాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. సమీక్షించిన సమయంలో వెండి దిగుమతులు ఏకంగా 56 శాతం పెరిగి 5,727 టన్నులుగా నమోదయ్యాయి. విలువ పరంగా 7.8 బిలియన్ డాలర్లు(రూ. 70 వేల కోట్లు)గా ఉంది. ఇది అంతకుముందు ఏడాది 9 నెలల సమయంలో దిగుమతి అయిన 3.4 బిలియన్ డాలర్ల(రూ. 30.8 వేల కోట్ల) కంటే రెట్టింపు జరిగింది.

## స్వయంగా షాపింగ్ చేయనున్న ఏఐ




ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌తో కలిసి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త వ్యవస్థను బుధవారం పరీక్షించింది. వినియోగదారులు ఆంత్రోపిక్‌కు చెందిన క్లాడ్ ఏఐ యాప్ ద్వారా కిరాణా సామాగ్రి, ఆహారాన్ని ఆర్డర్ చేయడంతో పాటు, యూపీఐ ఉపయోగించి చెల్లించడాన్ని పరీక్షిస్తున్నామని ఎన్‌పీసీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోహిని రాజోలా తెలిపారు.షాపింగ్‌ను సులభతరం చేయడమే లక్ష్యంతో దీన్ని అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే భవిష్యత్తులో యాప్‌లను మార్చాల్సిన అవసరం లేకుండా వినియోగదారులు ఆర్డర్‌లను ఇవ్వమని, స్వయంగా చెల్లింపులు కూడా చేసేలా ఏఐని కోరవచ్చు. ప్రస్తుతం, దీన్ని కొంతమందితో పరీక్షిస్తున్నారు. బిగ్‌బాస్కెట్, జొమాటో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లాంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి ఏఐ షాపింగ్ చేస్తుంది. ఏఐ స్వయంగా ఖర్చు చేసేందుకు కస్టమర్లు రూ. 15,000 వరకు పరిమితిని సెట్ చేయవచ్చు.

# నిస్సాన్ 7 సీట్ల ఎంపీవీ గ్రావిటీ




నిస్సాన్ మోటార్ ఇండియా 7 సీట్ల బహుళ వినియోగ వాహనం (ఎంపీవీ) గ్రావిటీని ఆవిష్కరించింది. దీని పరిచయ ధర రూ.5.65 లక్షలు (ఎక్స్-షోరూమ్). రౌండ్ ఎల్‌ఈడీ లైటింగ్, సిగ్నేచర్ ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్ విత్ ఇంటిగ్రేటెడ్ డీఆర్ఎల్స్, క్రిస్టల్ ఎడ్జ్ ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్స్, ఎల్‌ఈడీ ఫాగ్ ల్యాంప్స్, పియానో బ్లాక్ 2డి గ్రిల్లే, ఫంక్షనల్ రూఫ్ రెయిల్స్, వైడ్-ఓపెనింగ్ డోర్స్, 20.32 సెంటిమీటర్ల ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్ విత్ వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, 17.78 సెం.మీ. డిజిటల్ క్లస్టర్, వైర్‌లెస్ ఛార్జర్, వాక్ అవే లాక్, ఫ్రంట్ అండ్ రేర్ పార్కింగ్ సెన్సార్లు వంటి సదుపాయాలు ఉన్నాయి. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌సీ, టీసీఎస్, హెచ్ఎస్ఏ, బీఏఎస్ ఏబీస్ విత్ ఈబీడీ, సీట్ బెల్ట్ రిమైండర్స్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. 1.0 లీటర్, 3 సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్, 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఈజెడ్ షిఫ్ట్ (ఏఎంటీ) ఆప్షన్లలో ఈ కారు లభ్యమవుతుంది. వేరియంట్ల వారీగా విసియా రూ.5.65 లక్షలు, అసెంటా రూ.6.59 లక్షలు, ఎన్-కనెక్టా రూ.7.20 లక్షలు, టెక్నా రూ.7.91 లక్షలు, ఎన్-కనెక్టా ఏఎంటీ రూ.7.80 లక్షలు, టెక్నా ఏఎంటీ రూ.8.49 లక్షల్లో (ఎక్స్-షోరూమ్) లభిస్తాయి. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. గ్రావిటీ తర్వాత టెక్టాన్ ఎస్‌యూవీ, లార్జ్ సెవన్ సీటర్ సి సెగ్మెంట్ ఎస్‌యూవీలను ఈ ఏడాది చివర్లో తీసుకొస్తామని నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరభ్ వత్స తెలిపారు.

# 2028 నాటికి 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్



2027 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30-35 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థను నిర్మించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఎకనామిక్ కోఆపరేషన్ (జీఈసీ) సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి.. భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో పటిష్టమైన భాగస్వామ్యాలు, వాణిజ్య సంబంధాల విషయంలో సమర్థవంతంగా పనిచేస్తోంది. ఇతర దేశాల నుంచి నమ్మకాన్ని పొందుతున్నామని, ప్రపంచ అవసరాల ఆధారంగా దేశ వాణిజ్య, పెట్టుబడులను ప్లాన్ చేస్తున్నట్టు గోయల్ తెలిపారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం తొమ్మిది వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు నమ్మకం, పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉన్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భవిష్యత్ వృద్ధి కోసం ఉద్దేశించినవి, ఇతర దేశాలు భారత అభివృద్ధిలో భాగం కావడానికి అవకాశం ఇస్తాయని ఆయన వివరించారు. భారత ప్రభుత్వం రెండు ప్రధాన సూత్రాల ఆధారంగా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ఆయన అన్నారు. అవి నమ్మకం, సామర్థ్యం. ఈ ఒప్పందాలపై సంతకం చేసే సమయంలోనూ ప్రభుత్వం ముఖ్యమైన రంగాలను రక్షిస్తుందని కూడా ఆయన స్పష్టం చేశారు. రాబోయే సంవత్సరాల్లో భారత ఆర్థికవ్యవస్థ చాలా వేగంగా వృద్ధి చెందుతుందని గోయల్ అన్నారు. 2047 నాటికి దేశ ఆర్థికవ్యవస్థకు 26 ట్రిలియన్ డాలర్లను జోడిస్తుంది. దేశ చరిత్రలో ఈ రకమైన వేగవంతమైన వృద్ధి ఇంతకు ముందు ఎన్నడూ చూడలేదు. గత ప్రభుత్వాలు టాయిలెట్లు వంటి ప్రాథమిక అవసరాలపై తగినంత దృష్టి పెట్టలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అందరి జీవన నాణ్యతను మెరుగుపరచడం, అందరినీ కలుపుకునేలా కృషి చేసిందని ఆయన వెల్లడించారు. ప్రధానంగా మౌలిక సదుపాయాలలో జరుగుతున్న మార్పులను పీయూష్ గోయల్ ప్రస్తావించారు. 5జీ ఇంటర్నెట్ మారుమూల ప్రాంతాలకు కూడా చేరిందని, మనదేశం ఇప్పుడు 500 గిగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలో రెండవ అతిపెద్ద విద్యుత్ ప్రసార నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఆర్థిక దౌత్యం అంటే దూరంగా ఉండటానికి బదులుగా బిజినెస్ లీడర్లు, ఇంటర్నేషనల్ పార్ట్‌నర్స్ దగ్గరి సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఏ దేశమైనా ఇకపై ఒంటరిగా అభివృద్ధి చెందలేవని, ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలతో కలిసి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌లో 'వాలియో' రూ. 2,100 కోట్ల పెట్టుబడులు



ప్రముఖ ఫ్రెంచ్ కార్ల విడిభాగాల తయారీ సంస్థ వాలియో దేశీయంగా భారీ పెట్టుబడులు ప్రకటించింది. భారత మార్కెట్లో 200 మిలియన్ యూరోలకు పైగా(మన కరెన్సీలో రూ. 2,146.18 కోట్లు) పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నట్టు కంపెనీ బుధవారం ప్రకటనలో తెలిపింది. దీని ద్వారా దేశంలో కంపెనీ గణనీయంగా విస్తరించే అవకాశం లభిస్తుందని, ఈ పెట్టుబడులు 'ఎలివేట్ 2028' ప్రణాళికలో భాగంగా ఉంటాయని కంపెనీ వెల్లడించింది. దీని ద్వారా 2024 నాటికి కంపెనీ అమ్మకాల విలువ 220 మిలియన్ యూరోల నుంచి 2028 నాటికి 700 మిలియన్ యూరోలకు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. కంపెనీ అమ్మకాలు రాబోయే మూడేళ్లలో మూడు రెట్లు పెరుగుతాయని వాలియో సీఈఓ క్రిస్టోఫ్ పెరిల్లాట్ చెప్పారు. అంతేకాకుండా 2028 తర్వాత కూడా కంపెనీ మరింత వేగంగా వృద్ధిని సాధిస్తుందనే నమ్మకం ఉందని అభిప్రాయపడ్డారు. భారత్‌తో పాటు అంతర్జాతీయంగా కార్ల తయారీ కంపెనీలకు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల వేగవంతమైన వృద్ధిని, కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తోంది. భారత్‌ను తాము ప్రపంచవ్యాప్తంగా మూడు ముఖ్యమైన మార్కెట్లలో ఒకటిగా పరిగణిస్తున్నట్టు వెల్లడించింది. కాగా, వాలియో కంపెనీ భారత మార్కెట్లో 1997 నుంచి కార్యకలాపాలను నిర్వహిస్తోంది. కంపెనీకి చెన్నై, పూణె, సనంద్, గుర్గావ్‌లో ఆరు తయారీ ప్లాంట్లు ఉన్నాయి. చెన్నై, బెంగళూరులలో గ్లోబల్ ఆర్అండ్‌డీ సెంటర్లు కూడా ఉన్నాయి. కంపెనీలో 7,500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

## ఎడిటోరియల్

# ఎఐ క్యాపిటల్‌గా భారత్

అమెరికా వాణిజ్య ఆధిపత్యం, చైనా ఒంటెత్తు పోకడలకు భిన్నంగా భారత్ ఒక 'మూడవ మార్గాన్ని' ప్రపంచానికి పరిచయం చేయబోతున్నదని చెప్పవచ్చు. కీలకమైన సంస్థల డేటా సెంటర్లు ఇండియాలో ఏర్పాటు చేస్తుండటంతో అంతర్జాతీ యంగా కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేయాలి? దాని పరిమితులు పరిధులు కూడా నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నది. ఈ సదస్సు చివరిరోజున అంటే ఫిబ్రవరి 20వ తేదీన భారత్ 'ఢిల్లీ డిక్లరేషన్' పేరిట ఓ డ్రాఫ్ట్ విడుదల చేయ బోతున్నది. అది భవిష్యత్తులో ఏఐ ఎలా పనిచేయాలన్న విధివిధానాలకు మార్గదర్శకంగా నిలవబోతున్నది. ఇప్పటికే ప్రధాని డీప్ ఫేక్ లాంటి సమస్యలను బహిరంగంగానే లేవనెత్తారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఎలా ఉండాలన్నది డిక్లరేషన్‌లో చర్చకు రానున్నది. ఇక ఏఐ కేవలం అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే పరిమితం కాకు డదని.. ఆఫ్రికా వంటి పేద దేశాలకు కూడా అందేలా చూడాలని పిలుపు ఇవ్వనున్నారు.. మొత్తంగా ఏఐకి భారత్ క్యాపిటల్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంతిమంగా భారత్ ఇప్పుడు కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదు.. ఏఐ ప్రపంచానికి మార్గదర్శి లేదా దిక్సూచిగా మారబోతోంది. భారత్ ఏఐ హబ్‌గా మారడానికి ఉన్న అవకాశాలు మరే దేశానికీ లేవన్నది వాస్తవం. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. డేటా వైవిధ్యం.. భారత్‌లోని భాషలు, సంస్కృతులు, భౌగోళిక పరిస్థితులు ఏఐ అల్గారిథమ్స్ శిక్షణకు అద్భుతమైన ముడిసరుకు.. ఇక్కడ ఒక ఏఐ మోడల్ సక్సెస్ అయిందంటే, అది ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా పనిచేయగలదని అంతర్జాతీయంగా పేరొందిన టెక్ కంపెనీలు నమ్ముతున్నాయి. అందుకే అమెరికాలోనే ఉచితంగా ఇవ్వని ఏఐ అత్యాధునిక మోడళ్లను ఇక్కడ ఉచితంగా అందజేస్తున్నాయి. ఇక డెమోగ్రాఫిక్ డివిడెండ్.. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాతోపాటు ఇంగ్లిష్ మాట్లాడే సాంకేతిక నిపుణులు భారత్ సొంతం. ఇది అంతర్జాతీయ సంస్థలను అయస్కాంతంలా ఆకర్షిస్తున్నది. దీంతో పాటు ప్రధానమైన మరో అంశం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. యూపీఐ లాంటి వ్యవస్థల ద్వారా సామాన్యుడిని డిజిటల్ పరిధిలోకి తెచ్చిన అనుభవం భారత్‌కు ఉంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో 'ఇండియా ఏఐ మిషన్' సాగుతున్నది.

కొన్నేళ్ల క్రితమే భారత ప్రభుత్వం ఒక నిబంధన తెచ్చింది. 'భారతీయుల డేటా (ముఖ్యంగా బ్యాంకింగ్, వ్యక్తిగత వివరాలు) భారత గడ్డపై ఉన్న సర్వర్లలోనే ఉండాలి.' దీంతో గతంలో అమెరికా లేదా సింగపూర్‌లో సర్వర్లు పెట్టుకున్న గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్ వంటి సంస్థలు తప్పనిసరిగా భారత్‌లో డేటా సెంటర్లు నిర్మించా ల్సి వచ్చింది. ఇది ఒక ముందస్తు 'మాస్టర్ ప్లాన్'. అందుకోసమే ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం డేటా సెంటర్ల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. విదేశీ క్లౌడ్ కంపెనీలు భారత్‌లో డేటా సెంటర్లు పెట్టి ఇక్కడి నుండి ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తే, వారికి 2047 వరకు పన్ను మినహాయింపులు ప్రకటించింది. డేటా సెంటర్లను 'మౌలిక సదుపాయాల' జాబితాలో చేర్చడం వల్ల వీరికి తక్కువ వడ్డీకే రుణాలు దొరుకుతున్నాయి. మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్, ముంబై, పుణె ప్రాంతాల్లో సుమారు 21.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నది. విశాఖపట్నంలో గూగుల్ తన మొదటి పూర్తిస్థాయి 'ఏఐ హబ్'ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్లు కేటాయించింది. రిలయన్స్, అదానీ వంటి స్వదేశీ దిగ్గజాలు కూడా గిగావాట్ స్థాయి డేటా సెంటర్లను గుజరాత్, మహారాష్ట్ర తోపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మిస్తున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో డేటా సెంటర్ నిర్వహణ ఖర్చు (ముఖ్యంగా లేబర్, కన్స్ట్రక్షన్) చాలా తక్కువ. భారత్ సౌర విద్యుత్ రంగంలో దూసుకుపోతున్నది. డేటా సెంటర్లకు కావలసిన భారీ విద్యుత్తును గ్రీన్ ఎనర్జీ ద్వారా అందించడం వల్ల అంతర్జాతీయ కంపెనీలకు తమ 'కార్బన్ ఫుట్‌ప్రింట్' తగ్గించుకునే అవకాశం దొరుకు తోంది. 'డేటా ఇస్ ద న్యూ ఆయిల్' అని మనందరికీ తెలుసు.. ఆ చమురును నిల్వ చేసే 'ట్యాంకర్లే' ఈ డేటా సెంటర్లు.. భారత్ ఇప్పుడు ప్రపంచానికి డిజిటల్ గిడ్డంగిగా మారబోతున్నది. ఏఐ వల్ల కలిగే లాభాల కంటే, దాని మిస్ యూజ్ గురించిన ఆందోళనలే ఎక్కువ. అందుకే నియమ నిబంధనల విషయంలో భారత్ కఠినంగా వ్యవహరించనున్నది. భారతీయ వినియోగదారుల డేటా భారత గడ్డపైనే ఉండాలి. విదేశీ సంస్థలు మన డేటాను 'టెస్టింగ్ ల్యాబ్'గా వాడుకోవచ్చు కానీ, దానిని మనకు వ్యతిరేకంగా వాడకుండా చూడాలి. జర్నలిజం రంగంలో ఏఐ వల్ల తప్పుడు వార్తలు వ్యాపించే ప్రమాదం ఉంది. దీనిని అరి కట్టేలా ఏఐ కంటెంట్‌కు 'డిజిటల్ వాటర్‌మార్క్' తప్పనిసరి చేసే దిశగా చట్టాలు రాబోతున్నాయి. ముఖ్యంగా బ్యాం కింగ్, వైద్యం వంటి రంగాల్లో ఏఐ వాడకంపై స్పష్టమైన గైడ్‌లైన్స్ అవసరం. అంతేకాకుండా కొన్ని దశాబ్దాల కిందట భారతదేశం మెడికల్ డ్రగ్ ట్రయల్స్‌కు బలైంది.. గతంలో జరిగిన 'డ్రగ్ ట్రయల్స్' చేదు జ్ఞాపకాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు జరుగుతున్న 'డేటా ట్రయల్స్' విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ప్రజలు సమాచారాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ సమాచారం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. డేటా సెంటర్లు సహా ఇతర వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఎన్ని రాయితీలు ఇచ్చినా డేటా దుర్వినియోగం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నది.

# వేపాకు.. రోగాలకు దివ్యౌషధం



ఆయుర్వేద సంప్రదాయం నుండి ఆధునిక సైన్స్ వరకు.. భారతీయ సంస్కృతిలో వేప చెట్టుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. మన ఋషులు వేపలో దాగి ఉన్న అద్భుత ఔషధ గుణాలను ప్రాచీన కాలంలోనే గుర్తించారు. పంటలకు పురుగు మందుగా, బియ్యంలో పురుగు పట్టకుండా, క్రిమికీటకాలను నివారించడానికి వేపను ఉపయోగించేవారు. ఆధునిక శాస్త్ర పరిశోధనలు కూడా ఈ ప్రయోజనాలను నిర్ధారించాయి. ఆయుర్వేద సంప్రదాయం నుండి ఆధునిక సైన్స్ వరకు.. భారతీయ సంస్కృతిలో వేప చెట్టుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. మన ఋషులు వేపలో దాగి ఉన్న అద్భుత ఔషధ గుణాలను ప్రాచీన కాలంలోనే గుర్తించారు. పంటలకు పురుగు మందుగా, బియ్యంలో పురుగు పట్టకుండా, క్రిమికీటకాలను నివారించడానికి వేపను ఉపయోగించేవారు. ఆధునిక శాస్త్ర పరిశోధనలు కూడా ఈ ప్రయోజనాలను నిర్ధారించాయి. అంతేకాకుండా పురాతన కాలం నుంచి వేప చెట్టుకు పూజలు కూడా చేస్తారు. వేప చెట్టుకు పసుపు రాసి, బొట్లు పెట్టి ప్రదక్షిణలు కూడా చేస్తారు. వేపాకులు అద్భుతమైన ఔషధ గుణాలు.. పోషకాల గని. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ వ్యాధులు, మధుమేహం, జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా సహాయపడతాయి. వేపలో దాగి ఉన్న అద్భుతమైన ప్రయోజనాలను శాస్త్రవేత్తలు నాలుగు ముఖ్యమైన పరిశోధనల ద్వారా నిరూపించారు. 2015వ సంవత్సరంలో భారతదేశంలోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు వేపలో నింబల్ ఫ్లేవోన్ అనే రసాయనాన్ని గుర్తించారు. ఈ రసాయనం యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరస్ గుణాలను కలిగి ఉంటుందని, క్రిములను సమర్థవంతంగా చంపుతుందని వారు స్పష్టంగా నిరూపించారు. జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ హెన్రిచ్ కు చెందిన శాస్త్రవేత్తలు 2011వ సంవత్సరంలో వేపలో అజాదిరచిటిన్ అనే రసాయనం ఉందని కనుగొన్నారు. వేప నూనెలో ఉండే ఈ రసాయనం తలకు అప్లై చేసిన 10 నుండి 15 నిమిషాల్లో తలలోని పేలను పూర్తిగా నిర్మూలిస్తుందని వారి పరిశోధనలు నిరూపించాయి. 2014వ సంవత్సరంలో ఇండోనేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ గడ్జా మడ శాస్త్రవేత్తలు వేపలో నింబిడిన్ అనే రసాయనాన్ని కనుగొన్నారు. ఈ నింబిడిన్ ప్యాంక్రియాస్ గ్రంథిలోని బీటా కణాలను ఉత్తేజపరిచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గిస్తుందని, తద్వారా షుగర్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుందని వెల్లడించారు. ఈ రసాయనం ఇన్సులిన్ ఉత్పత్తికి కూడా దోహదపడుతుంది. అమెరికాలోని రోస్వెల్ పార్క్ క్యాన్సర్ ఇన్స్టిట్యూషన్ శాస్త్రవేత్తలు 2014లో వేపలో నింబిడాల్ అనే రసాయనాన్ని గుర్తించారు. ఈ రసాయనం క్యాన్సర్ కణాలు వాటంతట అవే చనిపోయేలా (అపోప్టోసిస్) ప్రేరణ కలిగిస్తుందని, క్యాన్సర్ వృద్ధిని అదుపు చేయడానికి, తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుందని వారు నిరూపించారు. ఈ నాలుగు రకాల పరిశోధనలు వేపలో ఉన్న ఔషధ గుణాలను, శక్తివంతమైన మెడిసిన్స్ లాగా ఇవి జబ్బులను తగ్గించడానికి పనికొస్తున్నాయని రుజువు చేశాయి.

# నిద్రపట్టక ఇబ్బందిపడుతున్నారా?



ఒత్తిడి, సోషల్ మీడియా వాడకం, ఆలోచనలు, ఇతర వ్యాపకాలు ఇలా కారణాలు ఏవైనా సరే సరైన నిద్ర ఉండట్లేదు చాలా మందికి. చక్కగా నిద్రపోవాలని ట్రై చేసినా ఏవో కొన్ని కారణాల వల్ల మంచి నిద్ర అనేది కరువైపోయింది. దీంతో ఎక్కువ మంది హ్యాపీగా నిద్రపోవడానికి మెడిసిన్స్ వేసుకోవడానికి కూడా వెనుకాడరు. అలాంటి వారు మంచిగా నిద్రపోవాలంటే జీడిపప్పులు హెల్ప్ చేస్తాయని చెబుతున్నారు డాక్టర్ అఖిల. జీడిపప్పులు తీసుకోవడం వల్ల మెడిసిన్ తీసుకున్నట్లుగానే హాయిగా నిద్రపడుతుందని సూచిస్తున్నారు. నిద్రపట్టకపోవడం వల్ల కొన్ని సమస్యలొస్తాయి. మానసిక సమస్యలు వస్తాయి. ఏకాగ్రత తగ్గుతుంది. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మూడ్ స్వింగ్స్, ఆందోళనగా ఉంటుంది. దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గుతుంది. బరువు పెరుగుతారు. తలనొప్పి, డార్క్ సర్కిల్స్ పెరుగుతాయి. ముందురోజు సరిగా నిద్రపోకపోతే మరుసటి రోజు చాలా చిరాగ్గా ఉం టుంది. ఏ పనిని సరిగా చేయలేం. కోపం పెరుగుతుంది. ఇదివరకూ చెప్పినవి చిన్నచిన్న సమస్యలే. కానీ, ఎక్కువరోజులు నిద్రలేకపోతే అది ప్రమాదకర సమస్యలుగా మారే అవకాశం ఉంది. గుండె సమస్యలు, డయాబెటిస్, హైబ్లడ్ ప్రెజర్, డిప్రెషన్ వంటి ప్రమాద సమస్యలకి కారణంగా మారుతుంది. కాబట్టి, కచ్చితంగా నిద్ర ఉండేలా చూసుకోండి. ఆల్రెడీ సమస్యలు ఉంటే అవి మరింత పెరిగే అవకాశాూం ఉంది. జీడిపప్పుల్లో ట్రిప్టోఫాన్ అనే గుణం ఉంటుంది. ఇది బాడీలో మెలటోనిన్‌ని తయారుచేసుకోవడానికి

హెల్ప్ చేస్తుంది. ఈ మెలటోనిన్ అనేది నిద్రపోవడానికి హెల్ప్ చేసే హార్మోన్. అంతేకాకుండా, జీడిపప్పుల్లో మెగ్నీషియం, జింక్‌లు ఉంటాయి. ఇవి నరాల వ్యవస్థని శాంతపరుస్తాయి. అంతేకాకుండా యాంగ్జైటీని తగ్గిస్తాయి. ఉదయాన్నే నాలుగు నుంచి ఐదు జీడిపప్పుల్ని నీటిలో నానబెట్టాలి. కనీసం 4, 5గంటలైనా నానాలని గుర్తుంచుకోండి. వీటిని రాత్రి పడుకునే గంట ముందు తీసుకోవాలి. ఈ అలవాటు చేసుకుంటే చాలా వరకూ నిద్ర సమస్యలు దూరమవుతాయి. అయితే, ఇవి తినగానే మొదటిరోజు నుంచే నిద్రపడుతుందనుకోవద్దు. కనీసం మంచి రిజల్ట్స్ చూడడానికి 15 రోజులైనా ఫాలో అవ్వండి. ఇలా చేస్తే రోజురోజుకి మీ స్లీప్ క్వాలిటీ పెరుగుతుంది.

# తలకు నూనె పెట్టుకుంటే ఎంత సేపు ఉంచుకోవాలి



నేటి కాలంలో కాలుష్యం, పని ఒత్తిడి వల్ల జుట్టు రాలడం, జుట్టు చిట్లిపోవడం వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి చాలామంది జుట్టుకు నూనె రాసుకోవడం ఒక ప్రధాన పరిష్కారంగా భావిస్తారు. అయితే నూనె ఎప్పుడు రాయాలి? ఎంతసేపు ఉంచుకోవాలి? అనే విషయాలపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ అంశంపై ప్రముఖ డెర్మటాలజిస్ట్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ నిపుణులు డాక్టర్ రామ్ కొన్ని కీలక విషయాలు పంచుకున్నారు. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నూనె రాసే సరైన పద్ధతిని ఆయన వివరించారు. మన జుట్టు కెరాటిన్ అనే ప్రోటీన్ కణాలతో తయారవుతుంది. ఈ కణాలకు నీటిని త్వరగా పీల్చుకునే గుణం ఉంటుంది. తలస్నానం చేసినప్పుడు జుట్టు కణాలు నీటిని పీల్చుకుని ఉబ్బిపోతాయి, ఆ తర్వాత ఆరినప్పుడు తిరిగి సాధారణ స్థితికి చేరుతాయని డాక్టర్ రామ్ వివరించారు. ఇలా జుట్టు తరచూ ఉబ్బడం, మళ్లీ కుంచించుకుపోవడం వల్ల జుట్టు లోపల ఉండే సహజమైన బలం తగ్గిపోతుంది. దీనిని 'హైగ్రల్ ఫ్యాటీగ్' అని పిలుస్తారు. దీనివల్ల కాలక్రమేణా జుట్టు బలహీనపడి విరిగిపోవడం లేదా చిట్లిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. తలస్నానానికి ముందు తలకు నూనె రాయడం వల్ల అది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. నూనెకు నీటిని వికర్షించే గుణం ఉండటం వల్ల, ఇది జుట్టు కణాలు అధికంగా నీటిని పీల్చుకోకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల స్నానం చేసేటప్పుడు జుట్టు ఉబ్బడం తగ్గి, జుట్టు దెబ్బతినకుండా ఉంటుంది. షాంపూలో ఉండే రసాయనాలు నేరుగా జుట్టు కుదుళ్లను దెబ్బతీయకుండా నూనె ఒక అడ్డుకట్టలా ఉంటుంది. అందుకే షాంపూ చేయడానికి ముందు నూనె రాసుకోవడం వల్ల జుట్టు మృదువుగా ఉండటమే కాకుండా దాని సహజ సిద్ధమైన నిర్మాణం దెబ్బతినదు. చాలామంది నూనె రాసుకుని రాత్రంతా అలాగే ఉంచుకుంటారు. ఇలా చేయడం వల్ల జుట్టుకు ఎక్కువ పోషణ అందుతుందని వారి నమ్మకం. అయితే ఆయిలీ స్కాల్ప్ ఉన్నవారికి ఇది చాలా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తల చర్మంపై సహజంగానే ఉండే సీబమ్ అనే జిడ్డుకు తోడు, మనం రాసే నూనె ఎక్కువ సేపు ఉండటం వల్ల అక్కడ మలాసెజియా వంటి ఫంగస్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల చుండ్రు పెరగడం, తల దురద రావడం, చివరికి జుట్టు విపరీతంగా రాలడం వంటి సమస్యలు వస్తాయి. జుట్టుకు నూనె పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలను పొందడానికి గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. తలస్నానం చేయడానికి కేవలం 15 నుంచి 30 నిమిషాల ముందు జుట్టుకు నూనె రాసుకుంటే సరిపోతుంది. ఈ సమయంలోనే నూనె జుట్టుపై ఒక పొరలా ఏర్పడి స్నానం చేసేటప్పుడు నీటి నుంచి రక్షణ కల్పిస్తుంది. మరీ ముఖ్యంగా నూనెను జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు సున్నితంగా రాసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. తలకు నూనె పట్టించిన తర్వాత వేళ్లతో మృదువుగా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

# వారెవ్వా జింబాబ్వే

## శ్రీలంకపైనా ఘనవిజయం

## గ్రూప్-బిలో అగ్రస్థానం కైవసం

**ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లున్న గ్రూప్‌లో జింబాబ్వే జట్టు అగ్రస్థానంలో నిలుస్తుందని.. ఈ ఆఫ్రికా జట్టు ధాటికి కంగారూలు ప్రపంచకప్ నుంచి నిష్క్రమిస్తారని ఎవ్వరైనా ఊహించి ఉంటారా? అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ అజేయంగా నిలిచిన జింబాబ్వే.. గ్రూప్-బిలో టాప్ లేపింది. ఆస్ట్రేలియాపై విజయం గాలివాటం కాదని రుజువు చేస్తూ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకనూ మట్టికరిపించింది. కొలంబో**



టీ20 ప్రపంచకప్‌ను పసికూనగా మొదలుపెట్టిన జింబాబ్వే.. లీగ్ దశ ముగిసేసరికి పెద్ద జట్లను మించిపోయింది. గత వారం ఆస్ట్రేలియాకు దిమ్మదిరిగే షాక్ ఇచ్చిన ఆ జట్టు.. గురువారం శ్రీలంకనూ ఓడించి సంచలనం రేపింది. సొంతగడ్డపై ఆడుతూ, బ్యాటర్లకు సవాలు విసిరే 179 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించి కూడా శ్రీలంక ఓటమిని తప్పించుకోలేకపోయింది. ఆస్ట్రేలియాపై అదరగొట్టిన ఓపెనర్ బ్రయాన్ బెనెట్ (63 నాటౌట్; 48 బంతుల్లో 8ఐ4) మరోసారి జట్టుకు బలమైన పునాది వేయగా.. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' సికందర్ రజా (45; 26 బంతుల్లో 2ఐ4, 4ఐ6) మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్నందించాడు. మరుమాని (34; 26 బంతుల్లో 5ఐ4, 1ఐ6), ర్యాన్ బర్ల్ (23; 12 బంతుల్లో 2ఐ4, 1ఐ6) కూడా విలువైన పరుగులు చేశారు. లంక బౌలర్లలో దుషాన్ హేమంత (2/36), దునిత్ వెల్లలాగే (1/27), శానక (1/26) రాణించారు. మొదట నిశాంక (62; 41 బంతుల్లో 8ఐ4), పవన్ రత్నాయకే (44; 25 బంతుల్లో 3ఐ4, 2ఐ6) సత్తా చాటడంతో లంక 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. క్రీమర్ (2/27) ఆ జట్టుకు కళ్లెం వేయగా.. ముజరబాని, ఎవాన్స్ తలో 2 వికెట్లు పడగొట్టారు. బెదురే లేదు..: కంగారూలకే కంగారు పుట్టించారు. పైగా సూపర్-8 బెర్తు కూడా ఖరారైంది. దీంతో ఆత్మవిశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉన్న జింబాబ్వే.. పోరాడితే పోయేదేముందన్నట్లు లంకపై ఛేదనకు బలంగానే పూనుకుంది. ఆస్ట్రేలియాపై జట్టుకు అదిరే ఆరంభాన్నిచ్చిన బెనెట్, మరుమాని అదే తరహాలో మరోసారి రెచ్చిపోయారు. మరుమాని ఉన్నంతసేపూ ధనాధన్ షాట్లు ఆడి తొమ్మిదో ఓవర్లో వెనుదిరిగాడు. అప్పటికే 69 పరుగులతో జింబాబ్వేకు బలమైన పునాది పడింది. మరుమాని లాగే తర్వాత వచ్చిన బర్ల్ కూడా ధాటిగా ఆడాడు. మరో ఎండ్‌లో బెనెట్ ఇన్నింగ్స్‌కు స్థిరత్వం తెచ్చాడు. అయితే బర్ల్ ఔటయ్యాక స్కోరు వేగం తగ్గింది. 6 ఓవర్లలో 65 పరుగులు చేయాల్సి రావడంతో జింబాబ్వేకు కష్టమే అనిపించింది. కానీ హేమంత వేసిన 15వ ఓవర్లో రజా వరుసగా 6, 6, 4.. తర్వాత తీక్షణ బౌలింగ్‌లో 6, 4 బాది సాధించాల్సిన రన్‌రేట్‌ను అందుబాటులోకి తెచ్చాడు. 4 ఓవర్లలో 33 పరుగులు అవసరం కాగా.. రజా జోరు కొనసాగించడంతో సమీకరణం 2 ఓవర్లలో 13తో తేలికగా మారింది. కానీ 19వ ఓవర్లో హేమంత.. రజా, ముసికెవా (1)లను ఔట్ చేయడమే కాక 5 పరుగులే ఇవ్వడంతో ఉత్కంఠ నెలకొంది. చివరి ఓవర్ (తీక్షణ) తొలి బంతికే మున్యోంగా (8 నాటౌట్) సిక్సర్ బాదగా.. మూడో బంతికి బెనెట్ ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు నిశాంక లంక ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేయగా.. మిడిలార్డర్లో రత్నాయకే మెరవడంతో లంక మెరుగైన స్కోరు సాధించింది. అయితే మధ్య ఓవర్లలో ఆ జట్టును క్రీమర్ సహా జింబాబ్వే స్పిన్నర్లు కట్టడి చేశారు.

శ్రీలంక ఇన్నింగ్స్: నిశాంక (సి) మున్యోంగా (బి) క్రీమర్ 62; కుశాల్ పెరీరా (సి) క్రీమర్ (బి) ముజరబాని 22; కుశాల్ మెండిస్ (స్టంప్డ్) మరుమాని (బి) బర్ల్ 14; పవన్ రత్నాయకే (సి) క్రీమర్ (బి) ఎవాన్స్ 44; కమిందు (సి) అండ్ (బి) క్రీమర్ 7; శానక (సి) ముసెకివా (బి) ముజరబాని 6; వెల్లలాగే నాటౌట్ 15; హేమంత (సి) బర్ల్ (బి) ఎవాన్స్ 0; తీక్షణ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 178; వికెట్ల పతనం: 1-54, 2-100, 3-108, 4-123, 5-142, 6-164, 7-164; బౌలింగ్: సికందర్ రజా 4-0-36-0; ముజరబాని 4-0-38-2; మసకద్జా 3-0-23-0; ఎవాన్స్ 3-0-35-2; క్రీమర్ 4-0-27-2; బర్ల్ 2-0-16-1

జింబాబ్వే ఇన్నింగ్స్: బెనెట్ నాటౌట్ 63; మరుమాని (సి) అండ్ (బి) వెల్లలాగే 34; బర్ల్ (సి) కుశాల్ పెరీరా (బి) శానక 23; రజా (సి) శానక (బి) హేమంత 45; ముసికెవా (సి) శానక (బి) హేమంత 1; మున్యోంగా నాటౌట్ 8; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (19.3 ఓవర్లలో 4 వికెట్లకు) 182; వికెట్ల పతనం: 1-69, 2-98, 3-167, 4-169; బౌలింగ్: మదుశంక 3-0-20-0; మదుశాన్ 2-0-23-0; తీక్షణ 3.3-0-47-0; శానక 3-0-26-1; హేమంత 4-0-36-2; వెల్లలాగే 4-0-27-1

## మహ్మద్ నబీ స్పిన్ మాయాజాలం: కెనడాను చిత్తు చిత్తుగా ఓడించిన ఆఫ్ఘాన్



చెన్నై: టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన మ్యాచులో కెనడాపై ఆఫ్ఘానిస్తాన్ ఘన విజయం సాధించింది. బ్యాటింగ్?లో ఇబ్రహీం జద్రాన్ (95) మెరుపులు మెరిపించి తృటిలో సెంచరీ కోల్పోగా.. బౌలింగ్?లో మహ్మద్ నబీ నాలుగు వికెట్లతో స్పిన్ మాయాజాలం సృష్టించడంతో కెనడాను 82 పరుగుల తేడాతో ఆఫ్ఘాన్ చిత్తు చేసింది. ఇబ్రహీం జద్రాన్ మ్యాన్ ఆఫ్ ది మ్య?చ్ అవార్డ్ అందుకున్నాడు.

ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 200 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 95 రన్స్ చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మరో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (30) ఫర్వాలేదనిపించాడు. చివర్లో సెదికుల్లా అతల్ (44) మెరుపులు మెరిపించడంతో ఆఫ్ఘానిస్తాన్ భారీ స్కోర్ చేసింది. కెనడా బౌలర్లలో జస్కరన్ సింగ్ మూడు వికెట్లు పడగొట్టాడు. డిలాన్ హీలిగర్ ఒక సాధించాడు. అనంతరం 201 పరుగుల భారీ ఛేజింగ్?కు బరిలోకి దిగిన కెనడా ఓవర్లన్నీ ఆడి 118 రన్స్ చేసింది. కెనడా బ్యాటర్లలో హర్ష్ ఠాకర్ (30), సాద్ బిన్ జాఫర్ (28) తప్ప మిగిలిన వారంతా ఘోరంగా విఫలమయ్యారు. ఆఫ్ఘాన్ స్పిన్నర్లు కెనడా పతనం శాసించారు. మహ్మద్ నబీ నాలుగు వికెట్లతో కెనడా నడ్డి విరచగా.. రషీద్ ఖాన్ రెండు వికెట్లు తీశాడు. ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఓమర్జాయ్ చెరో వికెట్ తీశారు. దీంతో కెనడా 82 పరుగుల భారీ తేడాతో ఓటమి మూట గట్టుకుని మెగా టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## ఫాతిమా సనా షేక్ ఉల్లాసభరితమైన ఫోటోను పంచుకున్నారు



# వెంకీ.. రిస్క్ లేకుండా ఆడుతూ పాడుతూ...



టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా గోల, వందల కోట్ల బడ్జెట్ టెన్షన్లు, ఒళ్లు హూనం చేసుకునే యాక్షన్ సీక్వెన్స్‌ల హడావుడే కనిపిస్తోంది. కానీ వీటన్నింటికీ దూరంగా, తనదైన శైలిలో కూల్‌గా ఉంటూ బాక్సాఫీస్ దగ్గర హిట్లు కొట్టడం ఒక్క విక్టరీ వెంకటేష్‌కే సాధ్యం. గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సాలిడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ, 2026 లైనప్‌ను కూడా చాలా పక్కాగా, ఎక్కడా రిస్క్ లేకుండా ఆడుతూ పాడుతూ ప్లాన్ చేసుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్న 'ఆదర్శ కుటుంబం' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా లైనప్ చూస్తేనే మనకు ఒకటి అర్థమవుతుంది.. వెంకీ పెద్దగా కష్టపడిపోయే ప్రయోగాలు చేయడం లేదు. తనకు బాగా కలిసొచ్చిన ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్‌నే నమ్ముకుని, బాడీ లాంగ్వేజ్‌కు సెట్ అయ్యే క్యారెక్టర్లే ఎంచుకుంటున్నారు. ఇది నిర్మాతలకు కూడా పెద్ద ప్లస్. ఎందుకంటే త్రివిక్రమ్ వెంకీ కాంబినేషన్ అంటే మినిమం గ్యారెంటీ బిజినెస్ ఉంటుంది, సినిమాకు యావరేజ్ టాక్ వచ్చినా ఈజీగా సేఫ్ జోన్‌లోకి వెళ్ళిపోతుంది.దీని తర్వాత అనిల్ రావిపూడితో ఒక ప్రాజెక్ట్ లైన్లో ఉంది. ఇది 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ అయినా లేదా మరో కొత్త కథ అయినా.. అది పక్కా ఎంటర్టైనర్ అనే క్లారిటీ ఉంది. అనిల్ రావిపూడితో పని చేయడం అంటే షూటింగ్‌ను పిక్నిక్‌లా ఎంజాయ్ చేయడమే. యాక్షన్ బ్లాక్స్ కోసం నెలల తరబడి కష్టపడాల్సిన అవసరం లేదు, కేవలం తన టైమింగ్‌తో మేజిక్ చేస్తే చాలు. అందుకే ఈ కాంబినేషన్‌ను కూడా వెంకీ ఒక సేఫ్ బెట్ లాగే చూస్తున్నారు.ఇక అందరూ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్న 'దృశ్యం 3' పై కూడా సురేష్ బాబు క్లారిటీ ఇచ్చేశారు. అక్టోబర్‌లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇది థ్రిల్లర్ అయినప్పటికీ, షూటింగ్ పరంగా వెంకీకి పెద్దగా ఫిజికల్ స్ట్రెయిన్ ఉండదు. పైగా ఆల్రెడీ రెండు పార్టులు సూపర్ హిట్ అయ్యాయి కాబట్టి, మూడో పార్ట్‌కు ఓపెనింగ్స్ పరంగా అస్సలు టెన్షన్ ఉండదు. ఇలా ఒకదాని వెనుక ఒకటి కాంబినేషన్స్ మరియు సీక్వెల్స్‌తో వెంకీ తన మార్కెట్‌ను చాలా సేఫ్‌గా హ్యాండిల్ చేస్తున్నారు.వెంకటేష్ లైనప్ చూస్తుంటే ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది.. ఆయన ప్రయోగాలు చేసి ఆడియన్స్‌ను మెప్పించాలనే హడావుడిలో లేరు. తనకు ఏది సూట్ అవుతుందో, ప్రేక్షకులు తన నుండి ఏం కోరుకుంటున్నారో అది మాత్రమే ఇస్తున్నారు. అందుకే షూటింగ్స్ కూడా చాలా స్మూత్‌గా, టెన్షన్ లేకుండా జరిగిపోతున్నాయి. హీరోలందరూ హై వోల్టేజ్ యాక్షన్ అంటూ రిస్క్ చేస్తుంటే, వెంకీ మాత్రం ప్రశాంతంగా తన పని తాను చేసుకుంటూ బాక్సాఫీస్ దగ్గర లాభాలు చూస్తున్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com